




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 28 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 191 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## నేడు నగరానికి రాష్ట్రపతి

ముర్ము రాక సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు



## పర్యాటక ప్రాంతాలుగా

# చారిత్రక భవనాలు

**హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాల పరిరక్షణ**

**పురాతన మెట్ల బావుల పునరుద్ధరణ కోసం సీఐఐ ఒప్పందం**

**మూసీ ప్రక్షాళన ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామన్న సిఎం రేవంత్**





**హైదరాబాద్,సెప్టెంబర్27 (అక్షరం న్యూస్):** మూసీ పరివాహక ప్రాంతంలో చారిత్రాత్మక భవనాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాల పరిరక్షణకు ముందుకు రావాలని ఆయన పారిశ్రామికవేత్తలకు సూచించారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు పర్యాటక రంగాన్ని కూడా ముందుకు తీసుకెళతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లోని పలు పురాతన మెట్ల బావుల పునరుద్ధరణ కోసం సీఐఐ తో రాష్ట్ర పర్యాటక శాఖ శుక్రవారం ఒప్పందం చేసుకుంది. కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంగా కారణంగా నగరంలోని అనేక చారిత్రక కట్టడాలు శిథిలావస్థకు చేరుకున్నాయని సీఎం అన్నారు. ప్రస్తుతం పాత అసెంబ్లీ భవనాన్ని పునరుద్ధరిస్తున్నామని,

## వంటింట్లో

# నూనెల మంట

**భారీగా పెరిగిన వంటనూనెల ధరలు**

**లీటర్ ఆయిల్‌పై ఏకంగా రూ.20 వరకు పెరుగుదల**



**న్యూఢిల్లీ,సెప్టెంబర్27 (అక్షరం న్యూస్):** పండుగ సీజన్‌లో వంటనూనెలు మంటపెడుతున్నాయి. వంట చేసుకోవాలంటేనే ఆలోచించాల్సి వస్తోంది. దసరా, దీపావళి వంటి కీలక పండుగల సమయంలో వంట నూనెల ధరలుభారీగా పెరగడం ఆందోళనకు గురి చేసింది. లీటర్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్ ఏకంగా 130 రూపాయలకు చేరింది. రిటైల్‌గా వెల్లుల్లి 450 కిలో అమ్ముతున్నారు. ఉల్లి 70పైనే అమ్ముతున్నారు. ఇలా ఒక్కటేమిటి..అన్ని నిత్యావసర ధరలు భారీగా పెరిగాయి. వీటికి తోడు నిత్యం వాడే నూనె ధరలు పెరగడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ అధికారిక గణాంకాల ప్రకారం, ఈ నెల రోజుల్లో ఆవనూనె ధరలు 9.10 శాతం, పామాయిల్ ధరలు 14.16 శాతం పెరిగాయి. నెల రోజుల్లో, ఆవనూనె ధర ఇటు రిటైల్ మార్కెట్‌లో అటు ఆన్‌లైన్ కిరాణా కంపెనీల పోర్టల్స్‌లో 26 శాతం పెరిగింది. నెల రోజుల క్రితం ఆన్‌లైన్ కిరాణా పోర్టల్‌లో లీటరు ఆవనూనె రూ.139 కి లభించగా, ఇప్పుడు దీని ధర లీటరుకు

## ఔటర్‌ను రూ.7,380 కోట్లకు

# అమ్ముకున్నారు

- హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చే ప్రయత్నం చేశారా
- పదేళ్లపాటు వాటర్ లాగింగ్ సెంటర్లు అలాగే ఉన్నాయి
- మూసీ నిర్వాసితులకు అన్యాయం మాట అబద్ధం
- పాతబస్తీ మెట్రోను అడ్డుకునే కుట్రలు
- బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం

**హైదరాబాద్,సెప్టెంబర్27 (అక్షరం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మిస్తే.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.7,380 కోట్లకు అమ్ముకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. భారాస హయాంలో హైదరాబాద్‌పై పెట్టిన ఖర్చు వివరాలపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చే ప్రయత్నం చేశారా అని ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా వాటర్ లాగింగ్ సెంటర్లు అలాగే ఉన్నాయన్నారు. పాతబస్తీలో మెట్రోరైలు నిర్మాణాన్ని అడ్డుకున్నారని విమర్శించారు.



## మంత్రి పొంగులేటి నివాసాలపై

# ఈడీ దాడులు

**పలుచోట్ల ఏక కాలంలో దాడులు -ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందాలతో సోదాలు**


**హైదరాబాద్,సెప్టెంబర్27 (అక్షరం న్యూస్):** తెలంగాణ రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు చేపట్టారు. ఢిల్లీ నుంచి వచ్చిన అధికారుల బృందం ఏకకాలంలో 15 చోట్ల తనిఖీలు చేస్తోంది. గత ఎన్నికల సమయంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసాల్లో అధికారులు సోదాలు చేపట్టారు. జూబ్లీహిల్స్‌లోని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇంట్లో ఈడీ అధికారులు తనిఖీలు చేపట్టారు. హిమాయత్ సాగర్‌లో గల ఫామ్ హౌస్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూతురు, బంధువుల ఇళ్లలో రైడ్స్ కొనసాగుతున్నాయి. పొంగులేటి శ్రీనివాస రెడ్డికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్స్ ఇన్ ఫ్రా




## తిరుమల నిబంధనలు

# పాటించాల్సిందే

**ఎక్స్ వేదికగా ఏపీ సీఎం చంద్రబాబు పోస్ట్**



## నామతం సమానత్వం..

# డిక్లరేషన్‌లో రాసుకోండి

- ఆలయానికి వెళుతుంటే అడ్డుకోవడం దుర్మార్గం
- హిందూ ధర్మాన్ని రాజకీయాలకు వాడుకోవడం సరికాదు
- లడ్డూ వివాదాన్ని తప్పుదోవ పట్టించే యత్నంలో డిక్లరేషన్
- మాజీ సిఎంకే ఇంతటి అవమానం జరిగితే సామాన్యుల గతేం
- తిరుమల పర్యటన రద్దు చేసుకున్న జగన్..మీడియాతో సమావేశం


**అమరావతి,సెప్టెంబర్27:** నా మతమేమిటని అందరూ అడుగు తున్నారని..నా మతం మానవత్వ మని కావాలంటే డిక్లరేషన్‌లో రాసుకోవాలని జగన్ సవాల్ చేశారు. దేవుడి దగ్గరకు వెళ్తూంటే ఏ మతం అని అడుగుతారా అని ప్రశనించారు. తిరుమల పర్యటనను రద్దు చేసుకున్న



## సిఎం సహాయనిధికి రిలయన్స్

# 20కోట్ల విరాళం

**సిఎం రేవంత్‌ను కలిసి అందచేసిన కంపెనీ ప్రతినిధులు**



## పర్యాటక ప్రాంతాలుగా

# చారిత్రక భవనాలు

త్వరలోనే అందులో శాసన మండలి ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రస్తుతం శాసనమండలి ఉన్న జూబ్లీ హాల్ కు చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు. ప్రత్యేక టెక్నాలజీతో ఆ భవనాన్ని నిర్మించారని, భవిష్యత్తులో దాన్ని పరిరక్షించాల్సిన అవసరముందని సీఎం అభిప్రాయపడ్డారు. జూబ్లీహాల్ ను దత్తత తీసుకొని పరిరక్షించాలని ఆయన సీఐఐకి సూచించారు. ఉస్మానియా ఆస్పత్రి భవనాన్ని పరిరక్షిస్తామని, ఇందుకోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలిస్తున్నట్లు సీఎం వివరించారు. హైకోర్టు భవనాన్ని కూడా రక్షించాల్సిన అవసరముందని సీఎం అన్నారు. రాజేంద్రనగర్ లో హైకోర్టు నూతన భవనం నిర్మాణం కోసం 100 ఎకరాల స్థలాన్ని కేటాయించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్ సిటీ కాలేజ్ భవనంతో పాటు పురానాపూల్ బ్రిడ్జి వంటి చారిత్రక కట్టడాలను పరిరక్షించు కోవాల్సిన అవసరముందన్నారు. ఇప్పటికే చార్మినార్ పరిరక్షణ ప్రాజెక్ట్ కొనసాగుతోందన్నారు.

నగరంలో పురాతన మెట్ల బావులను పునరుద్ధరించి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడానికి పలువురు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారు ఒప్పంద పత్రాలు అందజేశారు. ఉస్మానియా యూనివర్సిటీలోని మహాలఖా మెట్ల బావి పునరుద్ధరణకు ఇన్ఫోసిస్ సంస్థ ఒప్పందం చేసుకుంది. సాయి లైఫ్ సంస్థ మంచిరేవుల మెట్ల బావిని దత్తత తీసుకుంది. భారత్ బయోటెక్ సంస్థ సాలార్ జంగ్, అమ్మపల్లి బావులను పునరుద్దరించనున్నది. అడిక్‌మెట్ మెట్ల బావిని దొడ్ల డైరీ, ఫలక్ నుమా మెట్ల బావిని టీజీ ఆర్టీసీ, రెసిడెన్సీ మెట్ల బావిని కోఠి ఉమెన్స్ కాలేజీ పునరుద్ధరించనున్నది.

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉచితంగా రాష్ట్రంలో పర్యాటక, చారిత్రక ప్రాంతాలను సందర్శించే అవకాశం కల్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందుకోసం తెలంగాణ దర్శిని కార్యక్రమాన్ని తీసుకువచ్చామని, దానికి సంబంధించిన జీవోను ఇప్పటికే జారీ చేశామన్నారు. చారిత్రక, పర్యాటక ప్రాంతాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం తెలంగాణ దర్శిని తీసుకుని వచ్చినట్లు సీఎం వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీప్రసాద్, సీఐఐ తెలంగాణ ఛైర్మన్ సాయి ప్రసాద్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఔటర్‌ను రూ.7,380 కోట్లకు

# అమ్ముకున్నారు

మూసీ' నిర్వాసితులకు అన్యాయం చేస్తున్నారన్న ప్రతిపక్షం ఆరోపణలను మంత్రి ఖండించారు. మూసీ బఫర్ జోన్, ఎఫ్టీఎల్‌ను ఎక్కడ ముట్టుకోలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మూసీ ప్రజలకు 10వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మాజీ మంత్రి కేటీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రకటించారని గుర్తుచేశారు. శుక్రవారం సచివాలయం మీడియా పాయింట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... అధికారంలో ఉంటే ఒకలా.. అధికారం కోల్పోతే మరోలా తాము మాట్లాడమని మంత్రి పొన్నం ప్రభాకర్ తేల్చిచెప్పారు. మూసీ రివర్ బెడ్ నివాసాల సర్వే జరుగుతుందని.. అక్రమ కట్టడాలు అయినా.. ఇళ్లను కోల్పోయిన వారికి పునరావాసం కల్పిస్తామని చెప్పారు. ఎన్నికలకు ముందు రింగ్ రోడ్డును రూ. 7వేల కోట్లకు అమ్ముకుంది గత బీఆర్ఎస్ పార్టీ కాదా! అని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కృష్ణా, గోదావరి నీళ్లు ఒక్క టీఎంసీ అయినా తెచ్చారా? అని మంత్రి పొన్నం ప్రభాకర్ నిలదీశారు. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో చేసింది ఏంటి అంటే శూన్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను డిస్టర్బ్ చేయలేదని అన్నారు. గతంలో హైదరాబాద్‌లో భారీ వర్షాలు వస్తే రూ. 10వేలు బీఆర్ఎస్ కార్యకర్తలు పంచుకొని చేతులు దులుపుకున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ప్రజలపై మాజీ మంత్రి కేటీఆర్‌కు ప్రేమ ఉంటే నన్ను కలిసి మీ అభిప్రాయం పంచుకోండి. రాబోయే రోజుల్లో రూ. 5500 కోట్లతో మూసీకి గోదావరి నీరు తెచ్చే ఆలోచన చేస్తున్నాం. ఒళ్లు, నాలుక దగ్గర పెట్టుకుని వాస్తవ విమర్శ చేయాలి..లేదంటే పర్యవసానం తప్పదు! బీజేపీ - బీఆర్ఎస్ పార్టీలు తాన అంటే తందాన అని అంటుఅన్నాయి. సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి. హైదరాబాద్‌లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా బీజేపీ - బీఆర్ఎస్ పార్టీల నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారు' అని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వంటింట్లో నూనెల మంట

రూ.176 కి చేరుకుంది. అంటే గత నెలలో ధరలు 26.61 శాతం పెరిగాయి. మస్టర్డ్ ఆయిల్‌ను ఉత్తర భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో వంటనూనెగా ఉపయోగిస్తారు. ప్రభుత్వ లెక్కలు కూడా ఎడిబుల్ ఆయిల్ ధరల పెరుగుదల నిజమేనని చెబుతున్నాయి. కేంద్ర వినియోగదార్ల వ్యవహారాల శాఖకు చెందిన ధరల పర్యవేక్షణ

విభాగం వెల్లడించిన వివరాల ప్రకారం.. నెల క్రితం, 25 ఆగస్టు 2024న లీటరు ఆవాల నూనె రూ.139.19 కి లభించగా, ఇప్పుడు రూ.151.85 కి అందుబాటులో ఉంది. లీటరు ఆవనూనె దిల్లీలో రూ.165, ముంబయిలో రూ.183, కోల్‌కతాలో రూ.181, చెన్నైలో రూ.167 పలుకుతోంది.సాధారణంగా, దక్షిణ భారతదేశంలో వంటనూనెలుగా ఉపయోగించే పొద్దుతిరుగుడు పువ్వుల నూనె, పామాయిల్, సోయా ఆయిల్ రేట్లు కూడా పెరిగాయి. నెల రోజుల క్రితం, సన్‌ఫ్లవర్ ఆయిల్ లీటరు రేటు రూ.119.38 గా ఉండగా, ప్రస్తుతం లీటరు రూ.129.88 కి లభిస్తోంది. నెల క్రితం లీటరు రూ.98.28 గా ఉన్న పామాయిల్ ఇప్పుడు లీటరుకు రూ.112.2 కి చేరింది. సోయా ఆయిల్ ధరలు కూడా నెల రోజుల్లో లీటరుకు రూ.117.45 నుంచి రూ.127.62 కి పెరిగింది. వెజిటబుల్ ఆయిల్ ధర లీటరుకు రూ.122.04 నుంచి రూ.129.04 కి ఎగబాకింది.డిబుల్ ఆయిల్‌ల దిగుమతి సుంకాన్ని పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. దీనివల్లే వంటనూనెల దిగుమతులు ఖరీదయ్యాయి. క్రూడ్ సోయాబీన్ ఆయిల్, క్రూడ్ పామాయిల్, క్రూడ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై దిగుమతి సుంకాన్ని 0 నుంచి 20 శాతానికి; రిఫైన్డ్ ఎడిబుల్ ఆయిల్స్ దిగుమతిపై సుంకాన్ని 12.5 శాతం నుంచి 32.5 శాతానికి పెంచింది. ప్రభుత్వ నిర్ణయం వల్ల పామాయిల్ నుంచి సోయా వరకు అన్ని రకాల వంటనూనెల ఖరీదయ్యాయి. దేశీయ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు దిగుమతి సుంకాన్ని పెంచినట్లు కేంద్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ, రేట్ల పెంపు ప్రభావం నేరుగా సామాన్య జనంపై పడింది. నూనెలను ఎక్కువగా వినియోగించే పండుగ సీజన్‌లో, సరైన టైమ్ చూసి సర్కారు దెబ్బకొట్టింది.

## నామతం సమానత్వం..

# డిక్లరేషన్‌లో రాసుకోండి

తర్వాత జగన్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా డిక్లరేషన్ అంశంపై స్పందించారు. తాను నాలుగు గోడుల మధ్య బైబిల్ చదువుతానని ప్రకటించారు. అందులో తప్పేముందన్నారు. బయటకు వెళ్తే హిందూ సంప్రదాయాలను అనుసరిస్తానని చెప్పారు. అలాగే ఇస్లాంనూ గౌరవిస్తానని.. సిక్కిజంను కూడా ఆచరిస్తానని చెప్పుకొచ్చారు. తన మతం మానవత్వమేనన్నారు. గతంలో తాను పదిహేను సార్లకుపైగా తిరుమల కొండపైకి వెళ్లి వచ్చానన్నారు. మాజీ ముఖ్యమంత్రికే ఈ పరిస్థితి వస్తే దళితుల పరిస్థితి ఏమిటని జగన్ ప్రశ్నించారు. హిందూ ధర్మాన్ని రాజకీయాలకు వాడుకోవడం కరెక్ట్' కాదన్నారు. తనను అడ్డుకోవడానికి ఇతర రాష్ట్రాల నుంచి బీజేపీ నేతల్ని కూడా తీసుకు వచ్చారని ఆరోపించారు. పాదయాత్ర చేసిన తర్వాత నడుచుకుంటూ తిరుమలకు వెళ్లాలని.. ముఖ్యమంత్రిగా ఉంటూ పట్టు వస్త్రాలు సమర్పించానని జగన్ తెలిపారు. అలాంటి తనను అడ్డుకోవాలనుకోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గుడికి వెళ్లే వ్యక్తిని ఏ మతం అని అడుగుతారా అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమలలో అన్యమతస్తులు శ్రీవారి దర్శనానికి వస్తే.. తమకు దేవదేవునిపై నమ్మకం ఉందని డిక్లరేషన్ ఇవ్వడం చాలా కాలంగా సంప్రదాయంగా ఉంది. గతంలో సోనియా గాంధీ, అబ్దుల్ కలాం కూడా డిక్లరేషన్లు ఇచ్చారు. అయితే ఆ తర్వాత రాజకీయ నేతలు మత పరమైన అంశాల్లో ఇలాంటి డిక్లరేషన్లు ఇవ్వడానికి సిద్ధపడటం లేదు. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి కూడా అలాంటి డిక్లరేషన్ అడుగుతున్న కారణమంగానే తిరుమలకు వెళ్లుండా ఆగిపోయినట్లుగా తెలుస్తోంది.

డిక్లరేషన్ విషయంలో ఆయన చేసిన వాదనను బట్టి ఈ విషయం అర్థం చేసుకోవచ్చని అంచనా వేస్తున్నారు. కూటమిలోఉన్న బీజేపీని కూడా ప్రశ్నిస్తున్నానని.. మత రాజకీయాలు చేయడం ఏమిటని మండిపడ్డారు. తిరుమల లడ్డూకు తయారు చేసిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని అబద్దాలు ప్రచారం చేస్తున్నారని జగన్ మరోసారి స్పష్టం చేశారు. కల్తీ జరగకపోయినా జరిగిందని ప్రచారం చేసి చంద్రాబాబే శ్రీవారి ఆలయ ప్రతిష్టను దెబ్బతీశారని.. మళ్లీ ఆయనే సిట్ వేశారని మండిపడ్డారు. మొత్తంగా జగన్ తిరుమల పర్యటన రద్దునకు.. డిక్లరేషనే ప్రధాన కారణంగా భావిస్తున్నారు. దైవ దర్శనానికి వెళ్తామంటే అడ్డుకునే ప్రయత్నం చేయడం దేశంలో ఎప్పుడూ జరిగి ఉండదని అని జగన్ అన్నారు. జగన్ తిరుమల పర్యటనకు అనుమతి లేదని మా పార్టీ నేతలకు పోలీసులు నోటీసులు ఇస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు గతంలో ఎప్పుడూ చూడలేదు. లడ్డూల అంశాన్ని పక్కదారి పట్టించేందుకు డిక్లరేషన్ అంశాన్ని తీసుకొచ్చారు. తిరుమల లడ్డూపై చెప్పినవన్నీ అబద్దాలని రుజువులు కనిపిస్తున్నాయి. సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి అసత్యాలు చెబుతున్నారు. తిరుమల పవిత్రతను, శ్రీవారి ప్రసాదాన్ని రాజకీయం చేస్తున్నారని జగన్ ఆరోపించారు. తితిదేలో 6 నెలలకు ఒకసారి టెండర్లు పిలవడం దశాబ్దాలుగా జరుగుతున్నదే. తక్కువ రేటుకు కోట్ చేసిన వారికి తితిదే టెండర్ ఖరారు చేస్తుంది. దశాబ్దాలుగా జరుగుతున్న కార్యక్రమాన్ని వివాదాస్పదం చేస్తున్నారు. క్వాలిటీ చెక్ చేయించాకే వాహనాలు వస్తాయి. తితిదే కూడా క్వాలిటీ చెక్ చేస్తోంది. పరీక్షలో విఫలమైన వాహనాలను వెనక్కి పంపడం సాధారణం. గతంలో తెదేపా హయాంలో కూడా కొన్ని ట్యాంకర్లను వెనక్కి పంపించారు. కల్తీ ప్రసాదాలను భక్తులు తిన్నట్టుగా దుష్ప్రచారం చేస్తున్నారు. తితిదే బోర్డు సభ్యులుగా తీసుకోవాలని కేంద్రం, సీఎంలు సిఫారసు చేస్తారు. తితిదే బోర్డు సభ్యులు ప్రముఖులు.. పారదర్శకంగా పనిచేస్తారని జగన్ అన్నారు. తప్పు చేసేందుకు అవకాశం లేని వ్యవస్థలో తితిదేలో ఉంది. మా హయాంలోనూ 18 సార్లు నెయ్యి ట్యాంకర్లను వెనక్కి పంపాం. శ్రీవారి ప్రసాదాల్లో వాడని నెయ్యిని వాడినట్లు ఎందుకు అంటున్నారు. అప్పుడప్పుడు నమూనాలను సీఎఫ్‌టీఆర్ఐ మైసూర్‌కు పంపిస్తారు. ఇప్పుడు నమూనాల పరీక్షకు మొదటిసారిగా గుజరాత్‌కు పంపారు. ఆవులు వెజిటబుల్స్ ఆయిల్స్ తిన్నా ఇలాంటి ఫలితాలు వస్తాయని చెప్పింది. ఈ విషయాలన్నీ నివేదిక డిస్‌క్లయిమర్స్‌లో రాశారు. గుజరాత్ నుంచి వచ్చిన నివేదికను తెదేపా కార్యాలయం రిలీజ్ చేసింది. రహస్య నివేదిక అయితే తెదేపా ఆఫీసు నుంచి ఎలా బయటకు వస్తుంది? ట్యాంకర్లలో వచ్చిన నెయ్యిని వాడలేదని తితిదే ఈవో చెప్పారు. సెప్టెంబరు 22న తితిదే ఈవో ప్రభుత్వానికి లేఖ పంపారు. తితిదే ఈవో పలుమార్లు చెప్పినా వినకుండా సీఎం మళ్లీ అబద్దాలు చెప్పారు. రాజకీయంగా లబ్ధి పొందేందుకే ఇలా అబద్దాలు ఆడుతున్నారు. తిరుమల ప్రసాదాలపై ఇలా దుష్ప్రచారం చేయడం అపవిత్రత కాదా అని ప్రశ్నించారు. గతంలో అనేకసార్లు తిరుమల వెళ్లా.. ఈ విషయం అందరికీ తెలుసు. శ్రీవారి దర్శనం చేసుకున్నాకే నా పాదయాత్ర ప్రారంభించా. పాదయాత్ర పూర్తయ్యాక కూడా నడిచివెళ్లి స్వామివారిని దర్శించుకున్నా. బ్రహ్మోత్సవాల్లో స్వామి వారికి ఐదుసార్లు వస్త్రాలు సమర్పించా. నా కులం, మతం గురించి ప్రజలందరికీ తెలుసు. గుడికి వెళ్లే వ్యక్తిని ఏ మతం అని అడగడం సరికాదు. మాజీ సీఎంకే ఇలాంటి పరిస్థితి ఉంటే మిగతావారి పరిస్థితి ఏంటి? మతం పేరుతో రాజకీయాలు చేయడం చాలా దౌర్భాగ్యం అని జగన్ ఆరోపించారు.

## తిరుమల నిబంధనలు

# పాటించాల్సిందే

అమరావతి,సెప్టెంబర్27: తిరుమల శ్రీవారి సన్నిధికి వెళ్లే ప్రతి ఒక్కరూ తితిదే నిబంధనలు పాటించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్ట్ చేశారు. భక్తుల మనోభావాలు, ఆచారాలకు భిన్నంగా ఏ ఒక్కరూ వ్యవహరించొద్దని విజ్ఞప్తి చేస్తున్నా. కలియుగ వైకుంఠమైన తిరుమల శ్రీవారి ఆలయం కోట్లాది మంది హిందువులకు అతిపెద్ద పుణ్యక్షేత్రం. ఈ దివ్యక్షేత్రం ఏపీలో ఉండటం మనందరి అదృష్టం. ఏడుకొండలవాడి పవిత్రతను కాపాడేందుకు, భక్తుల మనోభావాలను పరిరక్షించేందుకు మా ప్రభుత్వం ఎప్పుడూ అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది. తిరుమల దర్శనానికి వెళ్లే ప్రతి భక్తుడు అత్యంత నియమనిష్టలతో, శ్రద్ధాసక్తులతో స్వామివారిని ఆరాధిస్తారు. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే ఈ క్షేత్ర పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. శ్రీవారి సన్నిధికి వెళ్లే ప్రతి ఒక్కరూ ఆలయ నియమాలు, ఆగమశాస్త్ర ఆచారాలను, తితిదే నిబంధనలను తప్పక పాటించాలని కోరుతున్నా. భక్తుల మనోభావాలకు, ఆలయ ఆచారాలకు భిన్నంగా ఎవరూ వ్యవహరించొద్దని విజ్ఞప్తి చేస్తున్నానని చంద్రబాబు ట్వీట్ చేశారు.

# ఆర్‌పి పట్నాయక్ కుమారుడిపై దాడి

## కొట్టడంతో పాటు..చెవి కొరికిన సీనియర్

## రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్నాయక్

హైదరాబాద్,సెప్టెంబర్27:తన కుమారుడు వైష్ణవ్‌పై కళాశాలలో సీనియర్ విద్యార్థి దాడి చేయడంపై ప్రముఖ సంగీత, సినీ దర్శకుడు, నటుడు ఆర్పీ పట్నాయక్ గురువారం రాత్రి రాయదుర్గం పోలీసులను ఆశ్రయించారు. సీనియర్ విద్యార్థులు తరచూ ర్యాగింగ్ చేస్తూ దాడి చేస్తున్నారంటూ ఆయన ఫిర్యాదు చేశారు. ఓ ప్రైవేటు కళాశాలలో వైష్ణవ్ ఎంబీఏ చదువుతున్నాడని, కళాశాల బస్సులో ఇంటికి వస్తున్న సమయంలో సీనియర్ విద్యార్థి శ్యామ్ దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడని పోలీసులకు ఆర్పీ తెలిపారు. తీవ్రంగా కొట్టి చెవి కొరికినట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘటనను కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యమని పట్నాయక్ చెప్పారు. అందుకే పోలీసులను ఆశ్రయించినట్లు వెల్లడించారు. దాడి జరగడంతో వైష్ణవ్ ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నట్లు ఆయన తెలిపారు. ఆర్పీ పట్నాయక్ ఫిర్యాదు స్వీకరించిన రాయదుర్గం పోలీసులు.. నిందితుడు శ్యామ్‌పై

కేసు నమోదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు. కాగా, ఆర్పీ పట్నాయక్ విషయానికి వస్తే.. ఒకప్పుడు టాప్ సంగీత దర్శకుడిగా దూసుకెళ్లిన ఆర్పీ పట్నాయక్ ఆ తర్వాత కొంతకాలం దర్శకుడిగానూ ప్రతిభ కనబరిచారు. ప్రస్తుతం దర్శకుడిగానూ, సంగీత దర్శకుడిగానూ ఆయన బాధ్యతలను నిర్వహిస్తున్నారు. అలాగే హీరోగానూ కొన్ని మెమరబుల్ సినిమాల్లో ఆయన నటించారు.

## సిఎం సహాయనిధికి రిలయన్స్

# 20కోట్ల విరాళం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్27 (అక్షరం న్యూస్):**

వరద బాధితుల సహాయార్థం విరాళాలు అందుతున్నాయి. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రిలయన్స్ ఫౌండేషన్ భారీ విరాళాన్ని అందజేసింది. రూ.20 కోట్ల చెక్కును సీఎంఆర్‌ఎఫ్‌కు అందజేశారు. శుక్రవారం ఉదయం రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి ఎం ఎస్ ప్రసాద్, బోర్డు సభ్యులతో పాటు తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ రిలయన్స్ గ్రూప్ మెంటార్ పి వి ఎల్ మాధవరావులు జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లారు. అక్కడ సీఎంను కలిసి ఆయనకు రూ.20 కోట్ల చెక్కును అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాల్లో వరద సంభవించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా ఖమ్మం జిల్లా పూర్తిగా నీట మునిగింది. అనేక మంది ఇళ్లను కోల్పోయారు. ఈ నేపథ్యంలో వరద బాధితులను ఆదుకునేందుకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేత్తలు ముందుకు వస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్‌కు చిరంజీవి, బాలకృష్ణ, ఎన్టీఆర్, మహేశ్ బాబు, సాయిధరమ్‌తేజ్, విశ్వక్‌సేన్ సహా పలువురు విరాళాలు అందించారు.

## మంత్రి పొంగులేటి నివాసాలపై ఈడీ దాడులు

కార్యాలయాల్లో ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. కంపెనీ ఎండీ, డైరెక్టర్ల నివాసాలు, కార్యాలయాల్లో 15 బృందాలు తనిఖీలు చేపట్టింది. ఖమ్మంలో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ఇంటిలో రైడ్స్ కొనసాగుతున్నాయి. ఢిల్లీ జోనల్ అధికారులు తనిఖీలు చేపట్టారని తెలిసింది. నారాయణ పేట- కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రాఘవ కన్ స్ట్రక్షన్ కంపెనీ దక్కించుకుంది. దీనికి సంబంధం లేదని తెలుస్తోంది. గత ఎన్నికలకు ముందు కూడా పొంగులేటి ఇళ్లు, కార్యాలయాలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఇప్పుడు జరుగుతున్న రైడ్స్ దానికి కొనసాగింపు అని తెలుస్తోంది. పొంగులేటి శ్రీనివాస రెడ్డి కుమారుడు హర్ష రెడ్డి చిన్న వయస్సులోనే బిలియనీర్‌గా మారారు. రాఘవ కన్ స్ట్రక్షన్స్ వ్యవహారాలను ఆయనే పర్యవేక్షిస్తున్నారు. హర్ష రెడ్డి పేరుతో రూ.1300 కోట్ల ఆస్తులు ఉన్నాయి. ఇది చర్చానీయాంశం అవుతుంది. ఆ క్రమంలో వరసగా ఈడీ రైడ్స్ జరగడం చర్చకు దారితీస్తోంది.

## నేడు నగరానికి రాష్ట్రపతి

**హైదరాబాద్,సెప్టెంబర్27 (అక్షరం న్యూస్):**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒకరోజు పర్యటనకు శనివారం హైదరాబాద్‌కు రానున్నారు. ఇక్కడ నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొంటారు. దీంతో ఆమె పర్యటన సందర్భంగా పలుచోట్ల ఆంక్షలు విధించారు. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక, అటవీ, విద్యుత్, తదితర శాఖల ఏర్పాట్లపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్ష నిర్వహించారు. రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా భద్రతా ఏర్పాట్లు, బందోబస్తును పర్యవేక్షించాలని పోలీసులకు సూచించారు. అనంతరం రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన 8 రాష్ట్రాలకు సంబంధించిన స్టాళ్లను, 4 ఫుడ్ కోర్టులను, మీడియా సెంటర్‌ను, ఇతర స్టాళ్లను పరిశీలించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలుంటాయని అడిషనల్ సీపీ ట్రాఫిక్ విశ్వప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న ఉదయం 9 గంటల నుంచి బేగంపేట, హెచ్‌పీఎస్, పీఎన్‌టీ జంక్షన్, రసూల్‌పురా, సీటీవో ఎ÷-లాజా, టివోలి, కార్ఖానా, తిరుమలగిరి, లోతుకుంట, బొల్లారం రాష్ట్రపతి నిలయం ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని తెలిపారు.మేడ్చల్ జిల్లా శామీర్‌పేట పరిధిలోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 21వ స్నాతకోత్సవం 28న నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరవుతున్నారు. గౌరవ అతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, నల్సార్ ఛాన్స్‌లర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే, అలాగే సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నర్సింహులు విచ్చేస్తున్నట్లు విశ్వవిద్యాలయ వీసీ క్రిష్ణదేవరావ్ మీడియాకు వెల్లడించారు.

## డిప్యూటి సిఎం భట్టి ఇంట్లో చోరీ

### నగదు, బంగారంతో పరార్

### బెంగాల్లో పట్టుకున్న పోలీసులు

హైదరాబాద్,సెప్టెంబర్27: తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇంట్లో దొంగలు పడ్డారు. ప్రభుత్వంలో టాప్ 2 ప్లేస్‌లో ఉన్న భట్టి ఇంట్లోనే దొంగలు పడటం ఇప్పుడు సంచలనంగా మారింది. ఆయన ఇంట్లోంచి భారీగా నగదు, బంగారు ఆభరణాలు దోచుకెళ్లినట్లు సమాచారం. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 14లోని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ జరిగింది. ఈ దొంగతనంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల ఆచూకీ కోసం గాలించగా.. వారంతా పశ్చిమబెంగాల్‌లో ఉన్నట్లు గుర్తించారు. నిందితులను ఖరగ్‌పూర్ రైల్వే స్టేషన్‌లో బెంగాల్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు బీహార్‌కు చెందిన రోషన్ కుమార్ మండల్, ఉదయ్ కుమార్ ఠాకూర్‌గా గుర్తించారు. వీరి వద్ద నుంచి రూ. 2.2 లక్షల నగదు, 100 గ్రాముల బంగారం, విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. బెంగాల్ పోలీసులు నిందితులను అరెస్ట్ చేయడంతో.. వారిని అదుపులోకి తీసుకునేందుకు బంజారాహిల్స్ పోలీసులు బెంగాల్‌కు వెళ్లారు. ఇటీవల టాలీవుడ్ సీనియర్ నటుడు మంచు మోహన్ బాబు ఇంట్లోనూ చోరీ జరిగింది. ఇంట్లో పని చేసే వ్యక్తే ఈ చోరీకి పాల్పడ్డాడు. ఏకంగా రూ. 10 లక్షలు ఎత్తుకెళ్లాడు. మోహన్ బాబు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు ఆ దొంగను పట్టుకున్నారు. తిరుపతిలో నిందితుడిని గుర్తించిన పోలీసులు.. అతను దోచుకున్న సొమ్మును రికవరీ చేశారు. ఇప్పుడు భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ జరగడం సంచలనంగా మారింది.

నమ్మి తీసుకొచ్చి.. ఇంట్లో పని కల్పించి.. ఆశ్రయమిస్తే కొందరు కేటుగాళ్లు ఇలా విశ్వాస ఘాతుకానికి పాల్పడుతున్నారు. అన్నం పెట్టిన ఇంటికే కన్నం పెడుతున్నారు. దీంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రముఖుల ఇళ్లలోనే ఇలా జరిగితే.. సామాన్యుల ఇళ్ల పరిస్థితి ఏంటోనని ఆందోళన చెందుతున్నారు. కొత్త వారిని పనిలో పెట్టుకోవాలంటేనే జంకుతున్నారు. గతంలోనూ ఇలాంటి ఘటనలు చాలా జరిగాయి. పని పేరుతో ఇళ్లలో చేరిపోయి.. దోపిడీలకు పాల్పడిన ఘటనలు నగరంలో చాలా వెలుగుచూశాయి.

## శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి భారీ వరద

### ప్రాజెక్టు 22 వరద గేట్ల ఎత్తివేత

నిజామాబాద్,సెప్టెంబర్27(ఆర్ఎన్ఎ): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ నుంచి భారీ వరద నీరు వచ్చి చేరుతోంది. ఇన్‌ఫ్లో 1.09 లక్షల క్యూసెక్కులకు చేరుకుంది. దీంతో ప్రాజెక్టు 22 వరద గేట్లను ఎత్తి గోదావరిలోకి 82వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. కాకతీయ కాలువకు 6800 క్యూసెక్కులు, ఎస్కేప్ గేట్ల ద్వారా గోదావరిలోకి 1200 క్యూసెక్కులు విడుదల చేయడంతో జల విద్యుత్ కేంద్రంలోని నాలుగు టర్బయిన్ల ద్వారా 36.40 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని జెన్ కో డీఈ శ్రీనివాస్ తెలిపారు. వరద కాలువ హెడ్ రెగ్యులేటర్ ద్వారా దిగువ ఎల్ఎండీకి 19 వేల క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నారు. మంజీర, గోదావరి నదులు మళ్లీ ఉప్పొంగాయి. మహారాష్ట్ర, కర్ణాటకలో రెండ్రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. శ్రీరాంసాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టులకు వరద పోటెత్తడంతో మిగులు జలాలను దిగువకు వదులుతున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టుకు 16 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో మూడు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. దీంతో బోధన్ మండలం సాలూర వద్ద పాత వంతెనను ఆనుకుని మంజీరా నది ప్రవహిస్తున్నది. కందకుర్తి త్రివేణి సంగమ క్షేత్రం వద్ద హరిద్రా, మంజీరా నుంచి వస్తున్న వరదతో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నది. నదిలోని పురాతన శివాలయం పూర్తిగా నీట మునిగింది. ఈ వరద శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు చేరుతుండడంతో నీటిని దిగువకు వదులుతున్నారు. గురువారం 1.09 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో 22 గేట్లను ఎత్తి మిగులు జలాలను దిగువ గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. ఎస్సారెస్పీ పూర్తి స్థాయి నీటిమట్టం (1091 అడుగులు/80.5 టీఎంసీలు)తో తొణికిసలాడుతున్నది. మరోవైపు, పోచారం ప్రాజెక్టు నుంచి వరదనీరు పొంగిపొర్లుతున్నది. ఎగువ ప్రాంతాల నుంచి 500క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుండటంతో ప్రాజెక్టు డీఈలు వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రధాన కాలువ ద్వారా నీటి విడుదల నిలిపివేస్తున్నారు.



# ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని తగ్గించండి

కౌన్సిలర్ ఉషారాణి





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 27/ అక్షరం న్యూస్ :**
పర్యావరణం కలుషితం కాకుండా ఉండేందుకు ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగడంగా ఫ్రైడే మార్కెట్‌లో ప్లాస్టిక్ వాడొద్దని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ప్లాస్టిక్ వాడడం వల్ల అనేక రోగాలు వస్తాయన్నారు. మన రోజువారీ జీవితంలో ప్లాస్టిక్ విడదీయలేని భాగంగా మారిపోయింది. ఆహార పదార్థాలు, పానీయాలను ప్యాక్ చేయటం దగ్గరి నుంచి దుస్తులు, ఆటబొమ్మలు, పరికరాల వంటి వాటి తయారీలోనూ దీన్ని వాడుతున్నారు. ప్లాస్టిక్ ప్యాకేజీతో వైద్య పరికరాలు, సాధనాలను సూక్ష్మక్రిముల బారినపడకుండా కాపాడుకోవటమూ తెలిసిందే. కానీ నానాటికీ ప్లాస్టిక్ కాలుష్యం పెరిగిపోవటమే పెద్ద సమస్య అన్నారు. పర్యావరణం పూర్తిగా కలుషితంగా మారి ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ప్రజలు అవగాహన పెంచుకోని ప్లాస్టిక్‌ను పూర్తిగా నిసేధించి సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిలో బస్ డిపో ఏర్పాటుకు కృషి చేస్తున్నా

ఎమ్మెల్యే మదన్మోహన్ రావు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 27/అక్షరంన్యూస్:**
ఎల్లారెడ్డిలోబస్ డిపో ఏర్పా టుకు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు ఎల్లారెడ్డిని యోజకవర్గఎమ్మెల్యే మదన్ మోహన్ రా వు అన్నారు శుక్రవారంనిధుల కొరతతో మ ధ్యలోనే నిలిచిపోయిన నూతన బస్ స్టాం డ్ పనులను తిరిగి ప్రారంభించారుఈ సం ధర్బంగా ఆయన మాట్లాడుతూ నిలిచిపో యిన బస్ స్టాండ్ నిర్మాణ పనులకు నిధు లను చాలా కష్టపడి మంజూరు చేయించా నని మంజూరైన నిధులతో బస్ స్టాండ్ ని ర్మాణంతోపాటు సుందరీకరణపనులను చే పట్టి ప్రజలకుత్వరలోనే అందుబాటులోకి తెస్తామని అన్నారు ఈకార్యక్రమంలో మం డల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సా యిబాబా ఉపాధ్యక్షుడు ఇంతియాజ్ మా జీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనా రాయణ మాజీ జెడ్పిటిసి మైనార్టీ నాయకు షేక్ గయాజుద్దీన్ వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ బాధితునికి అంద జేత

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 27/అక్షరంన్యూస్:**



ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరి ధిలో ఓవ్యక్తి పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ సహాయంతో కనుగొని బాధితునికి అప్పగించారు ఎల్లారె డ్డి పట్టణ ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపిన వి వరాల ప్రకారం గొడ్డండ్ల రామకృష్ణ అనే వ్య క్తి తన సెల్ ఫోన్ పోగొట్టుకున్నాడు దాంతో ఎల్లారెడ్డి పోలీసులకు ఫిర్యాదుచేసి సిఈ ఐఆర్ పోర్టల్ లో దరఖాస్తు చేశాడు పోలీ సులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ఫోన్ స్వాధీనం చేసుకుని శుక్రవారం బాధితునికి అందజేశారు ఈ సందర్భంగా సెల్ఫోన్ అం దుకున్న బాధితుడు ఎస్సై కి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడు తూ ఎవరైనాతమ సెల్ ఫోన్ పోగొట్టుకున్న లేదా చోరీకి గురైన సిఈఐఆర్ పోర్టల్ లో పూర్తి వివరాలను పొందుపరచాలని సూ చించారు

# కొత్తగూడెం బార్ అసోసియేషన్ సభ్యుడు అంకం మల్లేష్ ఆకస్మిక మృతికి సంతాప సూచికంగా ఫుల్ కోర్ట్ రిఫరెన్స్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం లీగల్/ 27 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:**
న్యాయవాది మృతికి ఫుల్ కోర్టు రిఫరెన్స్ . బార్ అసోసియేషన్ సభ్యుడు అంకం మల్లేష్ ఆకస్మిక మృతికి సంతాప సూచికంగా శుక్రవారం ఫుల్ కోర్టు రిఫరెన్స్ జిల్లా కోర్టు హాల్ నందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాట్టీలు వసంత్ మాట్లాడుతూ యుక్త వయసులో గుండెపోటు రావడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి రెండు నిమిషాలు మౌనం పాటించారు. జి భానుమతి బత్తుల రామారావు, ఏ సుచరిత జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్వసంత్ మాట్లాడుతూ మల్లేష్ సౌమ్యుడు మంచి వ్యక్తి అని అతను మరణించడం బాధాకరం అని ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం లైబ్రరీ హాల్లో జరిగిన న్యాయవాదుల సమావేశంలో అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ మల్లేష్ మన మధ్య లేకపోవడం బాధాకరం అని అతని మృతి తీరని లోటు అని అన్నారు, ఈ కార్యక్రమంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పీవిడి లక్ష్మి మీర్జాఫీరదౌసి కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎంఎస్ఆర్ రవిచంద్ర, కార్యవర్గ సభ్యులు ఎస్ ప్రవీణ్ కుమార్ దూదిపాల రవికుమార్ ఎండి సాధిక్ పాషా సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



# శుక్రవారం సభ పోషణ మహా కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే

-పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం




**చొప్పదండి /కరీంనగర్, సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్ )**
చొప్పదండి మున్సిపల్ పరిధిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సభ, పోషణ మహా ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ,మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ ,వైస్ చైర్ పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి , డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ సరస్వతి , డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ సాజిదా, మున్సిపల్ కమిషనర్ నాగరాజు , మున్సిపల్ కౌన్సిలర్స్, సిడిపిఓ కస్తూరి , ఏసి డిపిఓ నర్సింగరాణి , ఐసిడిఎస్ సూపర్వైజర్స్ రమాదేవి, శశికిరణ్మయి మహిళాభివృద్ధి స్త్రీ శిశుసంక్షేమ శాఖ ఆల్ వింగ్స్ అధికారులు, పోషణఅభియాన్ సిబ్బంది. అంగన్వాడి టీచర్లు, మండలంలోని అన్ని గ్రామాల గర్భిణీ స్త్రీలు అందరూ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మన జిల్లాలో స్పెషల్ గా కలెక్టర్ పెట్టిన శుక్రవారం సభ యొక్క ప్రాముఖ్యత గురించి, గర్భిణీ దశ నుండి బాలింత దశ వరకు ఉన్న వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి, పోషకాహార ప్రాముఖ్యత, అనీమియా రక్తహీనతల గురించి కిచెన్ గార్డెన్,పరిసరాల పరిశుభ్రత ప్రభుత్వ ఆసుపత్రి ప్రసవాలు నార్మల్ డెలివరీస్ ఆరోగ్య మహిళ ప్రోగ్రాం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మండలం లోని అన్ని గ్రామాలలో అర్హులైన 100 మంది గర్భిణీ స్త్రీలకు ఇప్పనపల్లి చారిటబుల్ ట్రస్ట్ తరపున ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య లు సామూహిక శ్రీమంతాలు చేసినారు. శ్రీమంతలలో అందరికి ట్రస్ట్ తరపున చీర, గాజులు పువ్వులు పండ్లు అందజేశారు.

# చొప్పదండి పీఏసీఎస్ ని సందర్శించిన తమిళనాడు డీసీసీబీ, ఆర్సీఎస్ బృందం



**చొప్పదండి /కరీంనగర్,సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్ )**
శుక్రవారం రోజున ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండిని తమిళనాడు డిసిసిబి బ్యాంకు బృందం, ఆర్సీఎస్ సిబ్బంది, పీఏసీఎస్ సెక్రటరీలు 40 మంది సీటీఐ ట్రైనింగ్ లో భాగంగా విజయ్ కుమార్,బోధకులు సీటీఐ, టెస్కాబ్, స్వాతి డీజీఎమ్ మంగుళూరు క్షేత్ర సందర్శన నిమిత్తం వచ్చారు. పీఏసీఎస్ డెవలప్మెంట్ సెల్ రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ సంఘం అభివృద్ధి గురించి, సంఘం పొందిన అవార్డులు, రైతులకు ఇస్తున్న రుణాలు,ఎరువులు పురుగు మందులు,గోదాముల గురించి చక్కగా వివరించారు. సంఘ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి వారందరికీ స్వాగతం పలికి సంఘం ద్వారా రైతులకు చేస్తున్న పలు సేవలు గురించి వివరించారు. కరీంనగర్ జిల్లా సహకార బ్యాంకు మాకు ఆర్థికంగా సహాయం చేసి రైతులకు సకాలంలో పంట రుణాలు దీర్ఘకాలిక రుణాలు రైతులకు అందే విధంగా తోడ్పడుతుందన్నారు. ఇఫ్కో కంపెనీ రైతులకు సరిపడా ఎరువులను సరఫరా చేస్తున్నారని తద్వారా రైతులకు సకాలంలో ఎరువుల కొరత లేకుండా గోదాముల్లో నిలువ చేస్తున్నామని తెలిపారు. ఇఫ్కో కంపెనీ సంఘానికి ఉచితంగా డ్రోన్ అందించిందని తద్వారా రైతులు వారి పంట పొలాలకు డ్రోన్ ద్వారా పిచికారి చేస్తున్నారని కూలీల కొరతను అధిగమిస్తున్నారని తెలిపారు. పంట రుణం పొందిన ప్రతి రైతుకు పంట పెట్టుబడి కింద అదనంగా ఒక ఎకరాకు 20వేల రూపాయల చొప్పున రుణ సదుపాయం అందిస్తున్నామని సొసైటీ సభ్యుడు చనిపోతే 15000 దహన సంస్కారాల నిమిత్తం అందజేస్తున్నామని, సొసైటీ సిబ్బందికి, రైతులకు ఇన్సూరెన్స్ సొసైటీ తరపున చేయించామని తెలిపారు. సంఘ సెక్రటరీ కళ్లెం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ సొసైటీ పాలకవర్గం సహకారంతో, సొసైటీ సిబ్బంది అంకితభావంతో పని చేయడం ద్వారానే సంఘానికి దేశవ్యాప్త గుర్తింపు రావడం జరిగిందని తెలిపారు. సంఘంలో జరుగుతున్న లావాదేవీల గురించి వివరించారు. సంఘం మరింత బలోపేతం కావడానికి వారు అడిగిన ప్రశ్నలకు జవాబులు ఇచ్చినారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ముద్దం మహేష్ గౌడ్ గారు డైరెక్టర్లు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



-పట్టణ పద్మశాలి కుల సంఘం అద్యక్షులు దండె రాజయ్య -ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమం

**చొప్పదండి /కరీంనగర్,సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్ )**
శుక్రవారం రోజున స్వాతంత్ర్య సమరయోదులు, ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులు కొండ లక్షణ్ బాపూజీ జయంతి వేడుకలు చేనేత సహకార సంఘం భవన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి మున్సిపల్ వైస్ చైర్మన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి హాజరు అయినారు. నేత కార్మికులకు వివిద చేనేత వస్త్ర, భీమా, ఫించన్లు,ఉపాధి కల్పనలకు ప్రభుత్వాలతో చర్చించి చేనేతసహకారాలన్ని ఉపయోగించుకొనుటకు కృషి చేసారని ఆమె అన్నారు. అనంతరం నేత కార్మికులు అయినటువంటి సాంబరి కనుకయ్య, కొక్కుల దేవయ్యలను వైస్ చైర్మన్ విజయలక్ష్మిసాంబయ్య, పట్టణ అద్యక్షులు దండె రాజయ్య ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అద్యక్షులు దండె రాజయ్య, వైస్ చైరన్ ఇప్పనపల్లి సాంబయ్య, ఉపాధ్యక్షులు వల్లాల నగేశ్, పవర్,లూం యాజమాన్య సంఘం అద్యక్షులు ఎన్నం మునిందర్, కౌన్సిలర్స్ మహేశుని సంధ్యమల్లేశం, దండె జమునక్రిష్ణ, చేనేత సహకార సంఘం అద్యక్షులు అనుమల్ల నర్సయ్య, క్యాతం పురుషోత్తం పెంటి భూమయ్య, కళ్యాడపు శ్రీనివాస్ జక్కని మల్లేశం, చేనేత సహకార సంఘం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి బస్ స్టేషన్ ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్సై అనూష

-శుక్రవారం రాత్రి ఆకస్మిక తనికీ చేసిన ఎస్సై అనూష



**చొప్పదండి /కరీంనగర్ /సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్ )**
చొప్పదండి పట్టణం లోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం ను శుక్రవారం రాత్రి ఏడు గంటలకు చొప్పదండి ఎస్సై అనూష ఆకస్మిక తనికీ చేశారు. ఎస్సై తన విధులలో భాగంగా బస్ స్టేషన్ ను ఆకస్మిక తనికీ చేసి బస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అలాగే బస్ స్టేషన్ లో వున్న ప్రయాణికులకు బస్ స్టేషన్ లో ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. జన సమూహం వున్న ప్రదేశాలలో ఈ విదంగా పోలీసులు ఆకస్మిక తనిఖీ లు చేయటం వలన దొంగతనాలు, ఇంకా ఇతరత్రా శాంతి భద్రతా సమస్యలు తలెత్తకుండా ఉంటాయని ప్రజలు అనుకుంటున్నారు.

# తహశీల్దార్ కార్యాలయం లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుక

-పాల్గొన్న తహశీల్దార్ పీ. నవీన్ కుమార్



చొప్పదండి /కరీంనగర్, సెప్టెంబర్ 27( అక్షరం న్యూస్ )
స్వాతంత్ర్య సమరయోదులు, తెలంగాణ పోరాట యోదుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుక చొప్పదండి తహశీల్దార్ కార్యాలయం లో నిర్వహించారు . తహసీల్దార్ పీ. నవీన్ కుమార్ కొండా లక్ష్మణ్ బాపుజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో నాయబ్ తహశీల్దార్ శ్రీనివాస్ , తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో స్వచ్ఛ హి సేవా కార్యక్రమం



**చొప్పదండి/ కరీంనగర్, సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్ )**
స్వచ్ఛతా హి సేవా 2024లో భాగంగా నెహ్రూ యువకేంద్ర,నవతర యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిల్లవాడలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్ల అనూష్ ,పవన్, స్వర్గం సాయి ,రంజీత్ , మహేశ్ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి జాగృతి సమితి ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుక



**చొప్పదండి/ కరీంనగర్ సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్ )**
శుక్రవారం రోజున ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని పురస్కరించుకొని చొప్పదండి లోని పద్మశాలి కుల బాంధవులు అందరూ కలిసి పద్మశాలి జాగృతి సమితి ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో సిరిపురం శ్రీనివాస్, దూస కైలాష్ పతి, కొక్కుల కనకయ్య, మారంపల్లి నాగభూషణం, సిరిపురం భాస్కర్ ఎలిగేటి జనార్ధన్, అనుమండ్ల కనుకయ్య, మారంపల్లి లచ్చయ్య, దాసరి లక్ష్మీనారాయణ, మావిడాల సత్యనారాయణ ,అనుమండ్ల అంజయ్య, బైరి చంద్రశేఖర్, సిరిపురం మొండయ్య, కట్ల మధు, రుద్ర ప్రభాకర్, సిరిపురం రవికుమార్ ,సిరిపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ ను కలిసిన చైర్ పర్సన్.

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), సెప్టెంబరు 27, అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వచ్చిన ఆకుల వెంకటేష్ ను శుక్రవారం రోజు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు మర్యాద పూర్వకంగా కలిశారు. స్థానిక వార్డ్ కౌన్సిలర్లు, కూడ ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ ను కలిశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి.

## ఏఐవైఫ్ డిమాండ్.

### భగత్ సింగ్ 117వ జయంతి గోడ పత్రిక ఆవిష్కరణ..

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 27(అక్షరం న్యూస్ )
విప్లవ వీరుడు సర్దార్ భగత్ సింగ్ జయంతిని సెప్టెంబర్ 28న భగత్ సింగ్ 117వ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) అధ్యక్ష కార్యదర్శులు దేశామోని ఆంజనేయులు బీజ్జ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. %ూ౯ఖీ% నాగర్ కర్నూల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతి కి సంబంధించిన గోడ పత్రికను కామ్రేడ్ లక్ష్మణ చారి భవనంలోని శుక్రవారం ఆవిష్కరించారు. “భగత్ సింగ్ కు పూల దండ కాదు – భగత్ సింగ్ ను చదువుదాం” అంటూ గోడపత్రిక రూపొందించామన్నారు.

ఈ సందర్భంగా లిఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు దేశామోని ఆంజనేయులు మాట్లాడుతూ భగత్ సింగ్ జీవితం భారత దేశ యువతకు స్ఫూర్తిదాయకమని, అటువంటి మహనీయుని త్యాగాలను నేటి సమాజానికి తెలపాల్సిన భాధ్యత పాలకులదేనని వారు ఉద్ఘాటించారు. భగత్ సింగ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల ఐక్యతను చీల్చే మతోన్మాద రాజకీయాలు నేడు దేశంలో విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని, స్వాతంత్ర్య ఉద్యమ కాలంలోనైనా.నేటి కాలంలోనైనా అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చి దోపిడీదారులకు ఉపకరించే, దేశ ద్రోహ కర్తవ్యాన్నే మతోన్మాద శక్తులు నెరవేరుస్తున్నాయని ధ్వజమెత్తారు. దేశ స్వాతంత్ర్య సముపార్జన ధ్యేయంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్ సింగ్ స్వాతంత్ర్య అనంతరం కుల, మతాలకు అతీతంగా ధనిక, పేద తారతమ్యాలు లేని, అవినీతి రహిత సమసమాజ స్థాపన కలలు కన్నాడన్నారు. మతోన్మాద ముక్త భారతం సాదించడానికి భగత్ ఆలోచనలు, ఆయన చూపిన కార్యాచరణ, మనకు తరగని స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. ఇనుప కండరాలు, ఉక్కునరాలు గల యువత దేశానికి అవసరం అని ప్రభోదించి సూక్తిగా నిలిచి “ఆత్మ విశ్వాసంకు మించిన ఆయుధం లేదని చాటి




చెప్పిన భగత్ సింగ్ ప్రేరణతో, యువజనులతో మమేకమై ఉత్తేజ, ఉద్వేగభరితమైన ఉద్యమాలు సాగిస్తూ %ూ౯ఖీ% యూవజనుల గుండెల్లో నిలిచిందన్నారు.

జిల్లా కార్యదర్శి బీజ్జ శ్రీనివాసులు మాట్లాడుతూ సామాజిక, న్యాయం, లౌకిక వాదన పరిరక్షణ, శాస్త్రీయ సోషలిజం, తీవ్రవాదానికి వ్యతిరేకంగా శాంతి స్థాపన కోసం, అశ్లీల సాహిత్యం, అశ్లీల సినిమాల నిషేధం కోసం, దేశాన్ని చీల్చడానికి కుట్రలు చేసే వచ్చిన్నకర శక్తులకు వ్యతిరేకంగా, దేశ ఐక్యత, సమైక్యత కోసం %ూ౯ఖీ% కృషిచేస్తున్నదన్నారు. ఇంతటి పోరాట చరిత్ర కలిగిన %ూ౯ఖీ% ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతి ని పురష్కరించుకొని జిల్లావ్యాప్తంగా క్రీడోత్సవాలు, వ్యాస రచన, చిత్రలేఖన పోటీలు, సదస్సులు, ర్యాలీలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లిఏ ఐ వై ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వాడల బాలపీరు జిల్లా నాయకులు కపిలవాయి గోపి చారి చిన్న పాక శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## ఢీకొన్న ఇంజనీరింగ్ కాలేజీల బస్సులు

### డ్రైవర్ మృతి...20 విద్యార్థులకు గాయాలు

మెదక్,సెప్టెంబర్27: మెదక్ జిల్లాలో నర్సాపూర్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పట్టణ శివారులోని క్లాసిక్ గార్డెన్ వద్ద బీవీఆర్ఐటీ కళాశాలకు చెందిన రెండు బస్సులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఇద్దరు డ్రైవర్లు తీవ్రంగా గాయపడ్డారు. డ్రైవర్లు బస్సుల్లో ఇరుక్కుపోవడంతో బయటకు తీయడానికి శ్రమించాల్సి వచ్చింది. వారిలో నాగరాజు (50) మృతిచెందారు. 20 మందికి పైగా విద్యార్థులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఆస్పత్రులకు తరలించారు. ఘటనాస్థలానికి నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి, ఎస్సై లింగం చేరుకుని పరిశీలించారు. ఈ ప్రమాదంతో నర్సాపూర్– సంగారెడ్డి మార్గంలో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు పోలీసులు, కళాశాల సిబ్బంది చర్యలు చేపట్టారు.

## చెస్ క్రీడాకరులకు సిఎం అభినందన

### అర్జున్, హారికలకు 25లక్షల చొప్పున నజరానా

**హైదరాబాద్,సెప్టెంబర్27(అక్షరం న్యూస్):**
జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెస్ ఒలంపియాడ్ లో స్వర్ణపథకం సాధించిన తెలంగాణ ఆటగాళ్లు మర్యాదపూర్వకంగా కలిసారు. చెస్ ఒలంపియాడ్‌లో స్వర్ణపథకాలు సాధించిన తెలంగాణ ఆటగాళ్లను సిఎం రేవంత్ అభినందించారు. వారికి 25 లక్షల చొప్పున నగదు బహుమతనిని ప్రకటించారు. భారతదేశం తరపున మొదటిసారి స్వర్ణపథకాలు సాధించిన తెలంగాణ ఆటగాళ్లు అర్జున్ (హన్మకొండ), ద్రోణవల్లి హారిక (ఖమ్మం). ఇద్దరు ఆటగాళ్లకు చెరో రూ.25లక్షలు నగదు ప్రోత్సాహకం ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని అభినందించారు. సెప్టెంబర్ 10 నుంచి 23 వరకు బుడా పెస్ట్, హాంగరీలో జరిగిన చెస్ ఒలంపియాడ్‌లో వీరు స్వర్ణపతకాలు సాధించారు.

## మణికొండ మున్సిపాలిటీలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 27/ అక్షరం న్యూస్ :**
కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు నేటి యువతకు ఆదర్శమని మణికొండ మున్సిపాలిటీ చైర్మెన్ కస్తూరి నరేందర్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చైర్ పర్సన్ కస్తూరి నరేందర్ అధ్యక్షతన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కస్తూరి నరేందర్ మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ అందించిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, కమిషనర్ ప్రదీప్ కుమార్, డీఈ దివ్య జ్యోతి, కౌన్సిలర్లు రామకృష్ణ రెడ్డి, పద్మారావు, శ్వేతా కిరణ్, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి స్నేహితుల చేయూత



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) సెప్టెంబర్ 27**
: మండలంలోని కోమల్ల గ్రామానికి చెందిన అమన గంటి కృష్ణ ఇటీవల అనారోగ్యం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 2001–02 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం మృతుని కుటుంబానికి రూ. 32 వేలు ఆర్థిక సహాయం అందించారు, ఆ కుటుంబానికి ఎల్లవేళలా చేదోడువాదోడుగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం

### – మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 27/ అక్షరం న్యూస్ : స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి నిర్వహిస్తామని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా హిమాయత్‌సాగర్ జలాశయం వద్ద పారిశుద్ధ్య పనులను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతకు ప్రభుత్వం తీసుకువచ్చిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు అవగాహన కార్యక్రమాలను మరింత పెంచుతామని తెలిపారు. అనంతరం కమీషనర్ బి. శరత్ చంద్ర, గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ ల వద్ద క్లీనింగ్ చేయడాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం రాము, డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, వార్డు ఆఫీసర్ శ్రీశైలం, పర్యావరణ ఇంజనీర్ శ్రవణ్, శానిటరీ జవాన్లు సురేష్, యాదగిరి, తౌఫీక్, జగన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వరంగల్ భద్రకాళి ఉత్సవాలకు సిఎంకు ఆహ్వానం

హైదరాబాద్,సెప్టెంబర్27: వరంగల్ భద్రకాళి శరన్నవరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం చేశారు. ఉత్సవాలను ఏటా ఘనంగా నిర్వహిస్తారు. దీంతో భారీగా ఏర్పాట్లు చేశారు. ఈక్రమంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వరంగల్ శ్రీ భద్రకాళీ దేవస్థానం చైర్మన్ శేషు, ఈవో శేషుభారతి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిలు కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శ్రీ భద్రకాళీదేవి శరన్నవరాత్రి మహోత్సవ ఆహ్వానాన్ని అందజేసారు. ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు.



# హైడ్రా దూకుడు..విపక్షాల విమర్శలు !

హైడ్రా దాడులతో విపక్ష బిఆర్ఎస్, బిజెపిలు లోలోపల ఆనందంగా ఉన్నాయి. హైడ్రా ఎంతగా దూకుడు ప్రదర్శిస్తే ప్రభుత్వంపై అంతగా వ్యతిరేకత వస్తుందన్న భావనలో ఈ రెండు పార్టీలు ఉన్నాయి. అందుకే పేదలకు మద్దతుగా మాట్లాడుతున్నాయి. అగ్గి రాజేసేలా మాట్లాడుతున్నాయి. ఎక్కడ లేని మొసలి కన్నీరు కారుస్తున్నాయి. ప్రజలు తిరుగుబాటు చేయాలని కోరుకుంటున్నాయి. ఈ క్రమంలో ఇప్పుడు గతంలో ఆక్రమణలపై కెసిఆర్ సిఎంగా ఉండగా మాట్లాడిన వీడియోలు కూడా వైరల్ అవుతున్నాయి. ఆక్రమణలు కూల్చాల్సిందే అని ఆనాడు కెసిఆర్ గట్టిగానే అన్నారు. దీనికి సమాధానం చెప్పాలని మరోవైపు కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. మొత్తంగా ఎవరికి వారు రాజకీయ కోణంలో తమకు లాభమా కాదా అనన ధోరణిలో మాట్లాడుతున్నారు. హైదరాబాద్‌లో దశాబ్దాలు గా మూసీ ఆక్రమణలు జరిగాయి. ఓ నది కాస్తా.. చిన్న మురికి కాలువగా మారిపోయింది. ఇప్పుడు అది మొత్తం క్లియర్ చేయబోతున్నారు. అక్కడి నిర్వాసితులకు నష్టపరిహారం...పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించారు. అయినా అక్కడ కూల్చివేతల వల్ల జరిగే నెగెటివ్ ప్రచారం అంతా ఇంతా కాదు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి ఏ మాత్రం ఆలోచించడం లేదు. అయితే అందరికన్నా బిఆర్ఎస రాజకీయ లబ్ది పొందేలా చూస్తున్నది. వివిధ అంశాలపై ఎదురుదాడి చేయడం ద్వారా తమపై వచ్చిన అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. హైడ్రాతో రేవంత్‌రెడ్డికి చెడ్డపేరు వస్తుందని, అది తమకు కలిసి వస్తుందని భావిస్తోంది. అందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఇప్పుడు విపక్ష బీఆర్ఎస్ ఏకపక్ష దాడి చేస్తోంది. కూల్చివేతల కారణంగా ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే స్థాయికి వచ్చారని అంటున్నారు. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ విషయంలో ఏ మాత్రం తగ్గడం లేదు. తదుపరి మూసీ పరివాహక ప్రాంతాన్ని టార్గెట్ గా పెట్టుకుంది. కూల్చివేతలకు ముహూర్తం ఖరారు చేసు కుంది. మూసీలో ఆక్రమణలపై మార్కింగ్ చేసేస్తున్నారు. అయితే చాలా కాలంగా మూసీని ఆక్రమించుకుని ఉంటున్నారు కాబట్టి ఉన్న పళంగా వారిని తరిమేయకుండా.. పేదకు ఇళ్లు ఇస్తున్నారు. ఇప్పటికే నిర్మితమైన పదిహేను వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు వారికి కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఇకపోతే ఇప్పుడు సోషల్ మీడియా లో కూల్చివేతలకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారం అంతా ఇంతా కాదు. అంతా నేరుగా రేవంత్ రెడ్డినే విమర్శిస్తున్నారు. ఆయనే మా ఇళ్లను కూలగొడు తున్నారని చెబుతున్నారు. మూసీ ఆక్రమణదారుల్లో కొంత మంది అలాగే చెబుతున్నారు. ఇదే అదనుగా ఇక ప్రజలు తిరగబడటమే మిగిలిందన్నట్లు బీఆర్ఎస్ నేతల ప్రచారం ఉంటోంది. అయితే సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని సీఎం రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదు. తాను తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న కార్యక్రమాల వల్ల ఉపయోగం ఏమిటో ప్రజలకు ఖచ్చితంగా తెలుసని ధీమాగా ఉన్నారు. అందుకే ఆయన తనకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాన్ని లెక్క చేయకుండా పని చేసుకుంటూ పోతున్నారు. ఏదైనా పని ప్రారంభించి నప్పుడు సాఫీగా సాగిపోతే ఆ పనికి లేదా ఆ పని ద్వారా వచ్చే విజయానికి పెద్దగా గుర్తింపు ఉండదు. ఎంతో పోరాటం ద్వారా సాధించే విజయమే గుర్తుండిపోతుంది. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా హైదరాబాద్ ను తాను అనుకున్నట్లుగా తీర్చిదిద్దడానికి మొదట్లో వ్యతిరేకత కనిపించినా.. తరవాత ప్రజలు అర్థం చేసుకుంటారని గట్టిగా నమ్ముతున్నారు. నిజంగా మూసీ పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి.. అనుకున్న విధంగా ప్రాజెక్టును పట్టాలెక్కిస్తే.. రివర్ సిటీగా హైదరాబాద్ మారిపోతుంది. బ్యూటిఫుల్ లుక్ వస్తుంది. చెరువులు, నాలాల ఆక్రమణలు లేకపోతే.. ఎంత వర్షం పడినా ముంపు ఉండదు. మళ్లీ ప్రజా తీర్పునకు వెళ్లే సరికి ఈ ఫలితాలు కనిపిస్తాయని ప్రజలు ఆశీర్వదిస్తారని



రేవంత్ రెడ్డి నమ్ముతున్నట్లుగా ఉంది. నాలుగేళ్ల కిందట హైదరాబాద్‌లో అతి భారీ వర్షం కురిసింది. ఎంత అంటే.. ఎప్పుడూ నీళ్లు చూడని రోడ్లు కూడా నదుల్లా పారాయి. పదుల సంఖ్యలో జనం కొట్టుకుపోయారు. హైదరాబాద్‌లోని సగం ఇళ్లు నీట మునిగాయి. అంత వరద వందేళ్లలో రాలేదని అప్పటి ప్రభుత్వం చెప్పింది. నాలాలు కబ్జాకు గురయ్యాయని.. చెరువుల్ని కబ్జా చేశారని అన్నింటినీ క్లియర్ చేసి..మరోసారి అలాంటి పరిస్థితి రాకుండా చూస్తామని ప్రకటించారు. కానీ ఇప్పుడు అదే బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలో కూల్చివేతల్ని వ్యతిరేకిస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పు చేస్తోందని అంటోంది. హైడ్రా బాధితులకు అండగా ఉంటామని చెబుతోంది. ఇది ద్వంద్వ నీతి కాక మరోటి కాదు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారు. హైడ్రా ఇప్పటికీ నివాసం ఉన్న ప్రాంతాలను కూలగొట్టడం లేదని.. వారికి సమయం ఇస్తామని చెబుతోంది. కొత్తగా నిర్మాణంలో ఉన్నవాటిని మాత్రం వదిలి పెట్టేది లేదని చెబుతోంది. గత పదేళ్ల కాలంలో చెరువులు, ప్రభుత్వ భూములు విపరీతంగా కబ్జా అయ్యాయి. ఇటీవల కిష్టారెడ్డిపేటలో కూల్చివేసిన ఇళ్లు ఉన్నది ప్రభుత్వ భూమే. అలా వదిలేస్తే కబ్జా దారులకు వదిలేసినట్లవుతుంది. ఆ ధైర్యంతో వారు మరిన్ని కబ్జాలు చేస్తారు. ప్రభుత్వ భూములని తెలిసి కూడా చాలా మంది కొనుగోలు చేశారని ... మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తే తమ జోలికి రారన్నది వారి ధైర్యమని అనుకుంటున్నారు. కానీ ప్రభుత్వం మారడంతో మొత్తం సీన్ మారిపోయింది. మొన్నటి వరదల కారణంగా ఖమ్మం, విజయవాడ ప్రజలు ఎంతగా నష్టపోయారో చూశాం. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసుకోవాలి. ఖచ్చితంగా చెరువుల్ని.. నాలాల్ని.. కాపాడుకోవాలని ప్రజలు అంటున్నారు. దీని వల్ల ప్రభుత్వానికి మద్దతు లభిస్తోంది. మూసీ విషయంలో నిరుపేదలకు ప్రత్యామ్నాయం చూపించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయింది కాబట్టి.. అక్కడా వ్యతిరేకత రాదని.. వచ్చినా మిగతా ప్రజల మద్దతు ఎక్కువ ఉంటుందని భావిస్తున్నారు. కానీ దీనిని రాజకీయంగ ఆరాజేయాలని బిఆర్ఎస్, బిజెపిలు చూస్తున్నాయి.

# ఉద్రిక్తంగా మూసీ ప్రక్షాళన



### సర్వేను అడ్డుకున్న నిర్వాసితులు
### పెట్రోల్ పోసుకుని యువకుడి ఆత్మహత్యాయత్నం
### ఏళ్లుగా ఇక్కడే స్థలాలు కొనుక్కుని ఉంటున్నామని వెల్లడి
### రజాఏందర నగర్ వద్ద రోడ్డెక్కి ధర్నాకు దిగడంతో ట్రాఫిక్ జామ్

హైదరాబాద్,సెప్టెంబర్27: గ్రేటర్ హైదరాబాద్‌లో ఆపరేషన్ మూసీ ప్రక్రియ శరవేగంగా జరుగుతోంది. మూసీ సుందరీకరణలో భాగంగా నదీ గర్భంతోపాటు పరివాహక ప్రాంతంలో కట్టుకున్న ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, ఇతర నిర్మాణాలను తొలగించి వారికి ప్రత్యామ్నాయం చూపించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీంతో మహానగరంలో ఎక్కడ చూసినా మూసీ ప్రక్షాళన అంశం హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఏళ్ల తరబడి నివాసముంటున్న తమను నివాసాల నుంచి వెళ్లగొడుతుండడంతో
నిర్వాసితులు ఆందోళనకు గురవుతున్నారు. మూసీ ప్రక్షాళనలో భాగంగా పరిపరివాహక ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు సర్వేను వేగవంతం చేశారు. బఫర్ జోన్,మూసీ రివర్ బెడ్ పరిధిలోని ఆక్రమ నిర్మాణాలను గుర్తించి మార్కింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో చైతన్యపురి వినాయక్‌లో మూసీ సర్వేకు వచ్చిన అధికారులను స్థానికులు అడ్డగించారు. మా ఇండ్లు కూల్చొద్దు.మాకు అన్ని రకాల రిజిస్ట్రేషన్ ఉన్నాయి. కరెంట్, వాటర్ సప్లయ్ ఉన్నాయి.ఇప్పుడు ఎందుకు వచ్చారు అంటూ అధికారులను స్థానికులు, కార్పొరేటర్లు నిలదీశారు. ఓ యువకుడు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో ఉద్రిక్తత నెలకొంది. మరోవైపు రాజేంద్రనగర్ తహసీల్దార్ సిబ్బందిని, రెవెన్యూ, మున్సిపల్, ఎలక్ట్రికల్ అధికారులను సర్వే వద్దు వెళ్లి పోండంటూ మహిళలు అడ్డుకున్నారు. లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో రింగ్ రోడ్డుకు అడ్డంగా కూర్చుని డిఫెన్స్ కాలనీ వాసులు నిరసనకు దిగారు. దీంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం అయ్యింది. తమకు అన్యాయం చేస్తున్నారని స్థానికులు నినాదాలు చేశారు.
మూసీనది లోపల, బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలోని నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మేరకు మొదటి విడతలో నదీ గర్భంలోపల కట్టుకున్న ఇళ్లు, నిర్మాణాలను తొలగించేందుకు రెవెన్యూ, మూసీ అధికారులు ముందుకుసాగుతున్నారు. గురువారం లంగర్‌హౌజ్‌లోని ఆశ్రంనగర్, గోల్కొండ, ఇబ్రహీంబాగ్, కిషన్‌బాగ్, శంకర్‌నగర్, మూసారాంబాగ్, చాదర్‌ఘాట్, చైతన్యపురి, తదితర ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ మేరకు నిర్వాసితుల నుంచి ఆధార్‌కార్డు, కరెంట్ బిల్లు, నల్లా బిల్లులను సేకరించారు. ఇదే సమయంలో ప్రతి ఇంటిగోడకు ఆర్‌బీ–ఎక్స్ అంటే రివర్‌బెడ్‌లో ఇల్లు ఉందని సూచిస్తూ ముద్రవేశారు. నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయిస్తామని భరోసా కల్పించాలని సూచించింది. కాగా, గతంలో చేపట్టిన సర్వే ప్రకారం.. మూసీ పరివాహకం 55 కిలోమీటర్ల పరిధిలో దాదాపు 12,184పైగా అక్రమ కట్టడాలున్నట్లు రెవెన్యూ, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, పోలీసు, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగ అధికారులు తేల్చారు. నదీగర్భంలో 1,595 నిర్మాణాలను గుర్తించారు. ఇందులో 288 భారీ నిర్మాణాలు ఉన్నట్లు తేల్చారు. అలాగే నది సరిహద్దు నుంచి రెండు వైపులా 50 మీటర్ల వరకు ఉన్న నిర్మాణాలను బఫర్‌జోన్ కింద గుర్తించారు. ఇందులో మొత్తం 7,851 అక్రమ నిర్మాణాలు, 1,032 భారీ నిర్మాణాలున్నట్లు గుర్తించారు. ఇదిలా ఉండగా, ఎఫ్‌టీఎల్ పరిధిలో 3,004 అక్రమ కట్టడాలున్నట్లు తేల్చారు. నదీగర్భంలో ఇళ్లు కట్టుకున్న వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయిస్తున్న మాదిరిగానే.. బఫర్‌జోన్‌లోని ప్రభుత్వ స్థలంలో ఉన్న నిర్వాసితులకు కూడా రెండు పడకల ఇంటిని ఇవ్వనున్నారు. బఫర్‌జోన్‌లోని ప్రైవేట్ స్థలాల్లో చేపట్టిన భారీ నిర్మాణాలు, అపార్ట్‌మెంట్లు, ఇళ్లకు మాత్రం 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారంతోపాటు ఇంటి వ్యయాన్ని చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం.
ప్రధానంగా చెరువుల బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో కొనుగోలు చేసిన వారు హైరానా పడుతున్నారు. ఇదిలా ఉండగా, నదీ సరిహద్దు నుంచి రెండు వైపులా 50 మీటర్ల బఫర్‌జోన్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాల్లో ఇళ్లు, భారీ నిర్మాణాలు చేపట్టిన వారు ఆందోళనకు గురవుతున్నారు. ప్రధానంగా రూ. లక్షలు, కోట్లు వెచ్చించి అపార్ట్‌మెంట్లు కొనుగోలు చేసిన ఉద్యోగులు, ఇతరులు ఆందోళన చెందుతున్నారు. ఏ సమయంలో తమను ఇక్కడి నుంచి పంపిస్తారోనని టెన్షన్‌కు లోనవుతున్నారు. మూసీ ప్రక్షాళనలో భాగంగా గండిపేట మండలంలో అధికారుల బృందం సర్వే చేపట్టింది. తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బృందం సభ్యులు బైరాగిగూడ, హైదర్షాకోట్ ప్రాంతంలో ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో ఉన్న ఇళ్లను గుర్తించి వాటికి మార్కింగ్ చేశారు. అధికారులు నిర్వహిస్తున్న ఈ సర్వేకు పోలీస్ బందోబస్తును కూడా కల్పించారు.

# తిరుమల ఆయిల్ ఫామ్ కంపెనీ ద్వారా రైతులకు అవగాహన

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 27 అక్షరం న్యూస్** :ఉద్యాన శాఖ మరియు తిరుమల ఆయిల్ కెం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా జిల్లా ఉద్యాన అధికారి సిహెచ్ జగన్మోహన్ రెడ్డి, నూతనంగా వచ్చిన ఉద్యాన అధికారి మహేష్ తిరుమల ఆయిల్ కంపెనీ సీఈఓ కేశవ్ కళ్యాణ్కర్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ లో భాగంగా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కునారం గ్రామంలోని రైతు గీట్ల వరుణ్ మరియు జితేందర్ రెడ్డి గారి వ్యవసాయ క్షేత్రంలో 9 10ఎకరాలలో 527 పామ్ ఆయిల్ మొక్కలను నాటడం జరిగింది. ఇందులో రైతులకు పామ్ ఆయిల్ సాగుపై సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరంలో జిల్లాకు 2000 ఎకరాలు లక్ష్యంగా ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. దీనికి గాను పామ్ ఆయిల్ రైతులకు ఉద్యాన శాఖ తిరుమల ఆయిల్ పామ్ కంపెనీ ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. పామ్ ఆయిల్ రైతులకు తెలియజేయునది ఏమనగా మొక్కలు మరియు అంతర పంట పెట్టినందుకు సంవత్సరానికి రూ.4200 చొప్పున నాలుగు సంవత్సరాలకు కలపి రూ.16800 ఉద్యాన శాఖ ద్వారా రాయితీ ఇవ్వడం జరుగుతుంది.ఇందులో భాగంగా మొదటి, రెండవ మరియు మూడవ సంవత్సర వయసు గల తోటలలో చేయవలసిన పనులు నీటి మరియు ఎరువుల యజమాన్యం తెలియజేయడం జరిగింది.మొదటి సంవత్సరం మొక్కలు నాటేటప్పుడు ఒక్కొక్క గుంతలో 400 గ్రాములు సింగిల్ సూపర్ ఫాస్ట్ పాస్ పెట్ మరియు 50 గ్రాములు ఫోర్ రేట్ గుళికలు వేసి కలిపిన మట్టితో నింపాలి.మొక్కలను గుంత మధ్యలో నాటాలి. నాటిన వెంటనే పాదు



లు ఒక మీటర్ వ్యాసార్థంతో చేయాలి వెంటనే బిందు సేద్య పరికరాల ద్వారా నీటిని అందించాలి.పాదులు ఎప్పుడు తడిగా ఉండే విధంగా చూడాలి.రెండో సంవత్సరం మొక్కలకి రెండు మీటర్ల వ్యాసార్థంతో పాదులు చేయాలి ఎట్టి పరిస్థితుల్లో మొక్క యొక్క ఆకులు కోయడం గాని నరకడం గాని చేయరాదు. దగ్గరికి దున్న రాదు.రెండవ సంవత్సరం తోటల్లో అక్కడక్కడ పూత రావడం గమనించాలి పూత వచ్చిన వెంటనే పూత తీసే పరికరాల ద్వారా వెంటనే తొలగించాలి.ఈ విధంగా పూత తొలగించడాని అబ్లేషన్ అంటారు.ఇలా చేయడం వల్ల మొక్క వేరు వ్యవస్థ బాగా వృద్ధి చెంది పోషకాలను గ్రహించి చెట్టు బాగా పెరుగును దీనిని 15 రోజులకు ఒకసారి చేయవలసి ఉంటుంది. మూడవ సంవత్సరం తోటల్లో మూడు మీటర్ల దూరం లో పాదులు చేయాలి. ఎరువుల యజమాన్యం అన్ని తోటల్లో అన్ని వయసు గల తోటల్లో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ కింద సిఫారసు చేసిన మందులను క్రమం తప్పకుండా మొక్కకు అందించాలి. ఆసక్తిగల రైతులు ఎకరంనకి 57 మొక్కలు కాబట్టి రూపాయలు 1140 చెల్లించి రైతు యొక్క పట్టా పాస్ పుస్తకం ఆధార్ బ్యాంకు ఎకౌంటు పాస్ పుస్తకం సమర్పించి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరడమైనది మరియు ఏమైనా సమస్యలు కోసం ఉద్యాన శాఖ అధికారి %ూ%.మహేష్ (పెద్దపల్లి) గారిని సంప్రదించ వలసింది ఫోన్ నెంబర్ 8977714040, తిరుమల ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధి జీల అజయ్ 9154680524 గారిని సంప్రదించగలరు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా ఉద్యాన అధికారులు, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు,ఆయిల్ పామ్ ఫీల్డ్ అధికారులు, రైతులు పాల్గొనడం జరిగింది.

## విజయ్ కుటుంబాన్ని పరామర్శించిన - సీఐ బాబురావు



**మహబూబాబాద్ జిల్లా కొత్త గూడ సెప్టెంబర్ 27(అక్షరం న్యూస్ )**

మహబూబాబాద్ జిల్లా: కొత్తగూడ మండల కేంద్రము లోని గాంధీనగర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మల్లెల విజయ్ కుటుంబానికి చేదోడుగా నిలిచిన పోలీసులు ఆర్థిక సహాయం అందించిన గూడూరు సిఐ కలకోట బాబురావు అలాగే సాక్షి ఎలక్ట్రానిక్ మీడియా వాట్సప్ గ్రూప్ ద్వారా వివిధ దాతల నుండి సేకరించిన సుమారు లక్ష రూపాయల నగదుకు సంబంధించిన పత్రాలను సిఐ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందించిన గ్రూప్ సభ్యులు. జంగాల వినయ్ కుమార్ గోగు.విజయకుమార్. చెవ్వ రామచందర్ ఈ కార్యక్రమంలో కొత్తగూడ ఎస్ఐ కుశకుమార్ గంగారం ఎస్ఐ రవికుమార్. సర్పంచ్ మాజీ మల్లెల రణధీర్ పాకాల స్వామి పోలిసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఇల్లందు గెస్ట్ హౌస్ లో కాంట్రాక్టు కార్మికుల సంబరాలు



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు సంస్థ లాభాల్లో 5000 రూపాయలు బోనస్ ఇవ్వడంపట్ల సింగరేణి ఎల్లందు గెస్ట్ హౌస్ లో పనిచేసే కాంటాక్ట్ కార్మికులు శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ నాయకుడు నీటి బాలరాజు ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులంతా సీట్లు పంపిణీ చేసుకున్నారు.ా సింగరేణి కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికులకు 5000 రూపాలు దసరా బోనస్ ప్రకటించడం తో ంట్రాక్టర్ కార్మికుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది అందులో భాగంగా ఇల్లందు గెస్ట్ హౌస్ లో మద్దెల శ్రీనివాస్ అధ్యక్షతన కాంట్రాక్ట్ కార్మికులు సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు దీటి బాలరాజు మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా కాంట్రాక్ట్ కార్మికులను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కాంట్రాక్టు కార్మికుల కూడా బోనస్ ప్రకటించడం చాలా సంతోషకరమని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే గరీబోళ్ల ప్రభుత్వం అని ఇంకా ముందు ముందు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పని చేస్తుందని,ఇది మాటలు చెప్పే ప్రభుత్వం కాదు పనిచేసే ప్రభుత్వమని తెలిపారు ,కార్మికులతోపాటు కాంట్రాక్టు కార్మికులకు కూడా బోనస్ ఇచ్చినందుకు గాను ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ వంశీ కృష్ణ ,రామగుండము ఎమ్మెల్యే రాజఠాకూరు మక్కాన్ సింగ్ కు ధన్యవాదాలు తెలిపారు ఇంకా ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు జనగాం శ్రీనివాస్, ఉలంగుల రమేష్,మోయిను సన్నీ,ఓరుగంటి కృష్ణ అధిక సంఖ్యలో కాంటాక్ట్ కార్మికులు పాల్గొన్నారు

## పాముకాటుతో మహిళ మృతి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) సెప్టెంబర్ 27 :**

పాముకాటుతో ఓ మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని శ్రీమన్నారాయణపురంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన కొమురెల్లి సార్రెడ్డి- అరుణ (49) దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం అరుణ కూలీలతో కలిసి వారి పత్తి పంటలో పత్తి తీసేందుకు వెళ్లారు. పత్తి తీస్తుండగా అరుణకు పాము కాటు వేసింది. వెంటనే జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతుని భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు. మృతురాలికి భర్త సార్రెడ్డి, కుమారుడు మహేందర్, కూతురు మౌనిక ఉన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 27 అక్షరం ప్రతినిధి**

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లి గ్రామం లో రూ.50 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను డిఈ విశాలాక్షి కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. కాలనీలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీపడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం గోపనపల్లి గ్రామం వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఈ విశాలాక్షి, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు రాజు నాయక్, శేఖర్, రంగస్వామి, మురుగ, పల్లపు చంద్రమౌళి, నరసింహ, చిన్న, విక్రమ్ స్థానిక నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ ను సన్మానించిన మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు.. రహీం ఖాన్



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 27 అక్షర న్యూస్:**

మండల కేంద్రానికి ఇటీవల నూతనంగా తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన ఎండి వకీల్ ను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో ఎండి రహీం ఖాన్,మహమ్మద్ హుస్సేన్ లు ఉన్నారు

## అలరించిన కళోత్సవాలు విజేతగా బాలికల ఉన్నత పాఠశాల




**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 27 అక్షరం న్యూస్**

రాష్ట్ర విద్యా పరిశోధన సంస్థ ప్రతి సంవత్సరం 9వ తరగతి చదువుతున్న విద్యార్థులలో కళా నైపుణ్యం పెంపొందించుటకు గాను పెద్దపల్లి జిల్లా స్థాయిలో కళోత్సవ పోటీలు నిర్వహించడం జరిగింది అని జిల్లా అకాడమీక్ మానటరింగ్ అధికారి పిఎం షేక్ అన్నారు శుక్రవారం రోజున జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో జరిగిన కళోత్సవ పోటీలలో పలు మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా పెద్దపల్లి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు తెలిపారు. విద్యార్థుల నృత్యలతో అలరించిన ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మండల విద్యాధికారి సురేందర్ కుమార్ డిసిబి అసిస్టెంట్ సెక్రటరీ నరేష్ పెద్దపల్లి సిఆర్పిలు బాలసాని వెంకటేశం సుధాకర్ తో పాటు పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతివేడుకలు...



**మెదక్, బ్యూరో, హత్నూర, సెప్టెంబర్, 27( అక్షరం న్యూస్):**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ గ్రామంలో శ్రీ మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి వేడుకలు చిత్రపటానికి పూలమాలలు ఘన నివాళులు అర్పించారు సంఘం అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి బిట్ల రామస్వామి మాట్లాడుతూ దేశ సేవకు అంకితమై స్వాతంత్రపోరాటం నిరంతరం పోరాడిన వ్యక్తి బడుగు బలహీన వర్గాల కోసం ఆయన జీవితాంతం పోరాడి తెలంగాణ త్యాగశీలుల్లో ప్రథమంగా నిలిచిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆయన బాటలో నడవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్యదర్శి కు షి శ్రవణ్ కుమార్ కార్యవర్గసభ్యులు పి శ్రీనివాస్ రాందాస్ తుమ్మలపల్లి నర్సింలు సభ్యులు మధు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## తెల్కపల్లి ఎంఈఓగా చెన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**నాగర్ కర్నూల్ జిల్లా /తెల్కపల్లి /సెప్టెంబర్ 27(అక్షరం న్యూస్ )**
తెల్కపల్లి మండల విద్యాధికారిగా చెన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గతంలో మండల విద్యాధికారిగా పనిచేసిన చంద్రుడు చేతుల మీదుగా చార్జ్ తీసుకోవడం జరిగింది. ఇటీవల తెలంగాణ విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఇప్పటివరకు మండల నోడల్ అధికారిగా పనిచేసిన శ్రీనివాస్ రెడ్డి ని నూతన మండల విద్యాధికారిగా నియామకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలకపల్లి ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మరియు మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది నూతన ఎంఈఓ గారిని మరియు మాజీ ఎంఈఓ గారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మరియు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సుజీవన్ రెడ్డి, నరహరి మరియు ఉపాధ్యాయ సంఘ బాధ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గాం మండల ఎంఈవో కి శుభాకాంక్షలు తెలిపిన బిజేపి రామగుండం ఇంచార్జ్..

### -కందుల సంధ్యారాణి



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
అంతర్గాం మండలం విద్యాధికారి గా పదవీభాద్యతలు చేపట్టిన కే. ఎకాంబరం ని శుక్రవారం ఉదయం బిజేపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి మర్యాధపూర్వకంగా కలిసారు. అంతర్గాం జిల్లాపరిషత్ పాఠశాలలోని మండల రిసోర్స్ సెంటర్ కార్యాలయంలో వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సంధర్బంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూఅంతర్గాం జిల్లా పరిషత్ పాఠశాల ప్రదానోపాధ్యాయులుగా విద్యార్థులకు వారి సేవలందింస్తూ అంకితభావంతో పనిచేస్తున్న ఎకాంబరం అంతర్గాం మండల ఎం.ఈ.ఓ గా పధవీభాధ్యతలు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. సర్వీస్ లో ఉన్నత ప్రమాణాలు కలిగిన వారికి పదోన్నతులు తప్పకుండా వస్తాయి అనీ అన్నారు. విద్యార్థుల మరియు పాఠశాలల అభివృద్ధికి వారు కృషి చెయ్యాలని ఈ సందర్బంగా కోరారు.... ఈ కార్యక్రమంలో నాగరత్నం, రేణుక, అరుణ, శంకరయ్య, భాస్కర్ రెడ్డి, పద్మావతి, కొమురయ్య, శోభారాణి, ఫాహిమా, వసంత, శాంత, సుబ్రహ్మణ్యం, రమేష్, శ్రీనివాస్, రాజశేఖర్ పాల్గొన్నారు..

## సీయం రేవంత్ రెడ్డికి సింగరేణీ మారుపేర్ల భాదితుల పోస్టు కార్డుల ఉద్యమం

### ముఖ్యమంత్రివర్య ఇప్పటికైనా పరిష్కరించండి



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఆధ్వర్యంలో సింగరేణి మారుపేర్ల బాదితుల సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పోస్టు కార్డులను పోస్ట్ చేశారు. గోదావరిఖని పట్టణంలోని సూర్యనగర్ ప్రదాన తపాలా కార్యాలయం వద్ద సింగరేణి మారుపేర్ల తో ఇబ్బందులను ఎదుర్కొంటున్న కార్మిక వారసుల సమస్యలను పరిష్కరించాలని పోస్టు కార్డుల ద్వారా సీయం రేవంత్ రెడ్డికి విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ " సింగరేణి సంస్థలో కార్మికులు రెక్కలు ముక్కలు చేసుకొని పనిచేసి, సంస్థ అభివృద్ధిలో తమవంతు పాత్ర పోషించి, రిటైర్ అయిన కార్మికులు, వారిపై ఆధారపడ్డ వారి కుటుంబ సభ్యులు, వారి వారసులు మారు పేర్ల వలన ఉద్యోగాలు రాక, పెన్షన్లకు నోచుకోక, వైద్య సదుపాయాలు అందక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, భూపాలపల్లి బొగ్గు బావుల మీద సభలో సీయం రేవంత్ రెడ్డి ప్రస్తుత మంత్రుల సమక్షంలో, కార్మిక నాయకుల సమక్షంలో, కార్మికుల సమక్షంలో మారుపేర్ల సమస్యను మానవీయ కోణంలో వన్ టైమ్ సెటిల్మెంట్ క్రింద పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఈ మారు పేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని సీయం రేవంత్ రెడ్డి ని కోరుతూ పోస్టు కార్డులు పంపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ నాయకులు చెన్నూరి నాగరాజు, మొలుగూరి మహేష్, నాగుల శివకుమార్, సుందిళ్ల సూర్య, కుమ్మరి నాగార్జున, సింగరేణి మారుపేర్ల బాదితులు లక్క శ్రావణ్, పాతపల్లి హరీష్, దొమ్మేటి రాజు, బొమ్మక కార్తీక్, వేగోళపు సునీల్, పొన్నం వెంకటేష్, పల్లె సంతోష్, బొమ్మక రాజయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మూడుతరాల ఉద్యమశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

### సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ మూడుతరాల ఉద్యమశీలని, తెలంగాణ ప్రజల హక్కుల కోసం జీవితాంతం కృషి చేశారని, ఆయన చూపించిన మార్గం ఇప్పటికీ స్ఫూర్తిదాయకమని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. శుక్రవారం ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో సమతా సైనిక దళ్ ఎన్టీపీసీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బాపూజీ చేసిన ఎనలేని సేవలను కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి, సాయుధ పోరాటం నుంచి రాజకీయ పోరాటం వరకు తన త్యాగస్ఫూర్తిని చాటారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆయన చూపిన పట్టుదల, విశ్వాసం, తపన తెలంగాణ ప్రజలకు ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ సాధనే లక్ష్యంగా సమాజంలోని ప్రతి వర్గానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. ఆయన చూపిన మార్గం, విలువలు అందరికీ స్ఫూర్తిదాయకం కావాలని కోరారు. ఆయన ఆశయాల కోసం అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ సభ్యులు చందనగిరి ప్రమీల, చీమల ఆనంద్, చందనగిరి శివ, ఆత్రం హరీష్, ఉట్నూరి మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కమిషనరేట్ లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
స్వాతంత్ర సమరయోధుడు, తొలి మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజీ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... కొండా లక్ష్మణ్ బాపూజీ గారు మహనీయుడని.. మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని, ఆస్తులను దానం చేశారని, స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని, దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. కొమరంభీం జిల్లా, వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించారు. 1952 ఎన్నికల్లో తొలిసారి ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన కొండా లక్ష్మణ, తర్వాత 1967,1972లో భువనగిరి నుంచి అసెంబ్లీకి ప్రాతినిథ్యం వహించారు. 1957-60 వరకు ఉమ్మడి రాష్ట్రం డిప్యూటీ స్పీకర్‌గా, అనంతరం దామోదరం సంజీవయ్య క్యాబినేట్‌లో ఎక్సైజ్, చేనేత, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రిగా,

## స్వరాష్ట్ర సాధనలో అలుపెరగని కృషి చేసిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో కార్మిక, సమాచార శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1969 తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. తెలంగాణ కోసం ఉద్యమించి, ఉద్యమకారులతో ఇందిరాపార్కు వద్ద సత్యాగ్రహ దీక్ష, ఢిల్లీలో జంతర్‌మంతర్‌లో సత్యాగ్రహం చేయడం ఆయన పోరాట స్ఫూర్తికి నిదర్శనం. ప్రత్యేక రాష్ట్రం ఇవ్వకపోతే సమాంతర ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని తేల్చిచెప్పారని వారి జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శం అన్నారు .ఈకార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్ లు రవీందర్, అజయ్ బాబు, ఆర్ఐ దామోదర్, మల్లేశం, శ్రీనివాస్, వామన మూర్తి, సంపత్, సూపరిండెంట్ ఇంద్ర సేనా రెడ్డి , మనోజ్ కుమార్ , సంధ్య , సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.



## రామగుండం నగరపాలక సంస్థకు ఐఏఎస్ అధికారిని కమిషనర్ గా నియమించాలి

### సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కే కనకరాజ్




**జ్యోతి నగర్ సెప్టెంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం నగరపాలక సంస్థకు ఐఏఎస్ అధికారిని కమిషనర్ గా నియమించాలని సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కే.కనకరాజ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.రామగుండం నగరపాలక సంస్థ అంటేనే అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని,అలాగే అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఆయన అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని అనేక డివిజన్లో కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని ముఖ్యంగా రోడ్లు డ్రైనేజీల వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని ఆరోపించారు. వందల కోట్ల నిధులతో రామగుండం నగరపాలక సంస్థలు అభివృద్ధి పనులు చేపట్టి సుందరీకరిస్తామని ప్రజాప్రతినిధులు గొప్పలు చెబుతూనే ఉన్నారని కానీ నగరపాలక సంస్థలోని అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా ఉందని అన్నారు. గతంలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టి సస్పెండ్ కూడా చేశారని తెలిపారు.రామగుండం నగరపాలక సంస్థకు కమిషనర్ గా రావాలంటేనే అధికారులు జంకుతున్నారని ఒకవేళ వచ్చిన ఇక్కడ ప్రజా ప్రతినిధుల,కాంట్రాక్టర్ల ఒత్తిడిని తట్టుకోలేక తట్టా, బుట్టా సర్దుకొని వెళ్ళిపోతున్నారని అన్నారు.ఈ నేపథ్యంలో ఐఏఎస్ అధికారి కమిషనర్ గా వస్తేనే ఇక్కడ అవినీతి అక్రమాలను రూపుమాపి సరైన పాలన ప్రజలకు అందుతుందని ఆయన అన్నారు. శానిటేషన్ ఇంజనీరింగ్ విభాగాలే కాకుండా ప్రతి శాఖలో అవినీతి రాజ్యమేలుతుందని, డిజిల్ కుంభకోణం వాహనాల కొనుగోలు అక్రమాలు స్క్రాప్ మాయమైన విధానంలో సాచివేత దోరణి ఇలా చెప్పుకుంటూ పోతే అవినీతి నగరపాలక సంస్థలో నలుమూలల వ్యాపించిదని ఆరోపించారు. 2020లో ఐఏఎస్ అధికారి ఉదయ్ కుమార్ కమిషనర్ గా వచ్చిన తర్వాత నగరపాలక సంస్థ పాలన కొంతవరకు గాడిలో పడిందని ఆరు నెలలకే ఆయనను బదిలీ చేశారని తెలిపారు.నగరపాలక సంస్థ సరియైన విధంగా ప్రజలకు జవాబుదారీతనంగా పనిచేయాలంటే ఐఏఎస్ అధికారిని కమిషనర్ గా యుద్ధ ప్రాతిపదికన నియమించాలని ఇట్టి విషయంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ చొరవ చూపాలని ఆయన కోరారు.

## ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని రాముని గుండాలపై స్వచ్ఛ కార్యక్రమం






**జ్యోతి నగర్ సెప్టెంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో స్వచ్చతా హీ సేవా -2024 కార్యక్రమాన్ని రాముని గుండాల కొండపై నిర్వహించారు . నగర పాలక సంస్థ అధికారులు , పారిశుద్ధ్య సిబ్బంది సంయుక్తంగా రాముని గుండాల పరిసరాలను శుభ్రం చేశారు, ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ సెక్రెటరీ రాజు , సానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్ , హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, సూపర్ వైజర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు. 2. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్ , కార్పొరేటర్లు బాల రాజ్ కుమార్ , కన్నూరి సతీష్ కుమార్ , సెక్రెటరీ రాజు, ఎస్ ఇ శివానంద్ , ఇ ఇ పి వి రామన్ , సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ , హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్ , నగర పాలక సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి...

### కందునూరి శ్రీనివాస్ సిపిఎం మండల కార్యదర్శి...

**మహబూబాబాద్/గార్ల /సెప్టెంబర్ 27/అక్షరం న్యూస్...**
భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో యువత మతోన్మాదంపై ఉద్యమించాలని సిపిఎం గార్ల మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం చిరు ప్రాయంలోనే ఇంక్విలాబ్-జిందాబాద్ అంటూ ఉరి కంబాన్ని ముద్దాడి వీరమరణం పొందిన వీరుడు షాహిద్ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో యువత మతోన్మాదంపై ఉద్యమించాలని అన్నారు. భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకొని గార్ల మండల కేంద్రంలోని స్దానిక బస్ స్టేషను ప్రాంగణంలో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, భరత స్వాతంత్రోద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావషిలి విప్లవకారులలో భగత్ సింగ్ ఒకరని అన్నారు. భగత్ సింగ్ ఒక అధ్యయనశిలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు అంబటి వీరాస్వామి, అలవాల రామకృష్ణ, ఎస్ నాగరాజు,టి. నాగేశ్వరరావు ప్రవీణ్, కోటయ్య, సాయి,నవీన్, రాము,శ్రీను, రాజేష్, అంజయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






## నర్సాపూర్ బీవిఆర్ఐటి రెండు బస్సులు డీ... డ్రైవర్ మృతి...

### పలువురు స్టూడెంట్స్ కు గాయాలు మెదక్ జిల్లా నర్సాపూర్-సంగారెడ్డి ప్రధాన రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**మెదక్ బ్యూరో, నర్సాపూర్, సెప్టెంబర్ 27(అక్షరం న్యూస్ ):**
మెదక్ జిల్లా నర్సాపూర్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం ఈరోజు ఉదయం జరిగింది.స్థానిక బీవీఆర్ఇటి కాలేజి కి చెందిన బస్సులు రోజు మాదిరిగా హైదరాబాద్ నుండి నర్సాపూర్ మీదుగా కాలేజీ కి చేరుకునేవి. అదే తరుణం లో ఈరోజు స్టానిక్ క్లాసిక్ గార్డెన్ సమీపం లో ఎదురెదురుగా అనుకోకుండా ఢీ కొనడం తో ఒక బస్ కి చెందిన డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా మరో డ్రైవర్ తీవ్ర గాయాల పాలయ్యారు. బస్ లో ప్రయాణిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు కూడా గాయాలయవడంతో క్షత్ర గాత్రులను హుటా హుటినా ఆసుపత్రి కి తరలిస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎస్.జి.ఎఫ్ జిల్లా స్థాయికి ఎంపికైన గర్రెపల్లి విద్యార్థులు.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), సెప్టెంబరు 27, అక్షరం న్యూస్.**
అండర్ 17 బాలుర వాలీబాల్ లో గర్రెపల్లికి చెందిన విద్యార్థులు కే.చరణ్ జే.అజయ్, ఆర్.అక్షయ్. అండర్ 14 బాలుర వాలీబాల్ విభాగంలో ఏ.సాకేత్. అండర్ 17 బాలికల విభాగంలో టి. అక్షిత టీ.సమ్మక్క. అండర్ 14 బాలికల విభాగంలో టి. చంద్రకళ ఏం. సహస్ర, కబడ్డీ అండర్ 14 బాలికల విభాగంలో టీ.చంద్రకళ జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.డిస్క్ త్రోలో అండర్ 17 బాలికల విభాగంలో టి.అక్షిత ప్రథమ స్థానంలో, టి. అక్షిత తృతీయ స్థానంలో. అండర్ 17 డిస్కస్ బాలుర విభాగంలో జే.అజయ్ ద్వితీయ స్థానంలో గెలుపొంది జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. విద్యార్థుల జిల్లా స్థాయి ఎంపికపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవితా ఉపాధ్యాయ బృందం, ఫిజికల్ డైరెక్టర్ ఆసియా బేగం హర్షం వ్యక్తం చేశారు.

## కాల్వ శ్రీరాంపూర్ లో...
## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 27 అక్షరం న్యూస్:**
మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయ ఆవరణలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సమాజానికి బాపూజీ చేసిన సేవలు మరువలేవని అన్నారు. తొలి దశ మలిదశ తెలంగాణ పోరాటంలో ఆయన పాల్గొన్నారు అని గుర్తు చేశారు. తన జీవిత కాలమంతా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పరితమించిన గొప్ప నాయకుడు బాపూజీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆడెపు శ్రీదేవి రాజు, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సబ్బని రాజమల్లు, గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు గోలి సుధాకర్, ఉపాధ్యక్షులు గోలి రంగయ్య, గోలి రమణయ్య( రైస్ మిల్) కాసర్ల, శ్రీనివాస్, గోలి శ్రీరంగం, గోలి శ్రీకాంత్,గోలి శ్రీనివాస్, కొండి సంపత్, నామని వెంకటేష్, గోలి కేశవులు, ఎనగందుల సంతోష్,దాసరి శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక తెలంగాణ కోసం మొదటి రాజీనామా చేసిందే కొండా లక్ష్మణ్ బాపూజీనే

### పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 27 అక్షరం న్యూస్**
ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా అధికారులతో మరియు నాయకులతో కలిసి కొండా లక్ష్మణ్ బాపుజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు అర్పించారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోదుడు తెలంగాణ ఉద్యమకారుడు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులర్పింస్తున్నమని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారు తెలంగాణ కోసం నిబద్ధతతో పనిచేసి తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. అతడిని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నాడు తెలంగాణ కోసం మంత్రి పదవి కి రాజీనామా చేసి త్యాగం చేసిన మొట్టమొదటి నాయకుడు లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా మన ప్రభుత్వ హయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు మరియు జిల్లా పద్మశాలి సంఘం నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంట పొలాలను పరిశీలన



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 27 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం కల్వచెర్ల గ్రామ పరిధి లో గల వరి పంట ను మంథని వ్యవసాయ సహాయ సంచాలకులు అంజనీ పరిశీలించటం జరిగింది, పరిశీలనలో భాగంగా వరికి అకు ఎండు తెగులు (బాక్టీరియా లీఫ్ బ్లైట్) గమనించటం జరిగింది దినికి ఒక ఎకరానికి 100 గ్రాములు ప్లాంటో మైసిన్ లేదా స్ట్రెప్టో మైసీన్, కాపర్ హైడ్రాక్సైడ్ తో కలిపి పిచికారి చేయాలి అని తెలిపారు. పాము పొడ తెగులు కు ఎకరానికి 400 ఎం ల్ హెక్సాకెనజోల్ పిచికారి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్రీకాంత్, ఏ ఈ ఓ అరవింద్ ,రైతులు పాల్గొన్నారు.

# రైతుల సహకారంతోనే సొసైటీ అభివృద్ధి

**రైతులకు రూ.3 కోట్ల బోనస్ -అక్టోబర్ 4 నుంచి పంపిణీ**

**ముల్కనూర్ సొసైటీ 68 వ వార్షిక మహాసభ -ముల్కనూర్ సొసైటీ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి**





**హనుమకొండ/భీమదేవరపల్లి/27 (అక్షరం న్యూస్):**
రైతులకు రూ .3 కోట్ల బోనస్ ను అక్టోబర్ 4 నుంచి పంపిణీ చేయనున్నట్లు ముల్కనూర్ సొసైటీ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి తెలిపారు. మండలంలోని ముల్కనూర్ సొసైటీ సంఘ పారాబాయిల్డ్ రైస్ మిల్ ఆవరణలో ముల్కనూర్ సొసైటీ 68వ వార్షిక మహాసభ శుక్రవారం నిర్వహించారు. ముందుగా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు అలిగిరెడ్డి కాశీ విశ్వనాథ రెడ్డికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన వివిధ పంటలకు కనీస మద్దతు ధర కల్పించడం ద్వారా రూ.3 కోట్ల ప్రయోజనం చేకూరినట్లు తెలిపారు. ముల్కనూర్ సొసైటీ సభ్యులకు 2023-2024 వార్షిక సంవత్సరంలో రూ. 150 కోట్ల అప్పులు ఇచ్చినట్లు తెలిపారు. పంట మాఫీ కింద 134 మంది సభ్యులకు లక్ష 50 వేల చొప్పున రూ.1 కోటి మాఫీ చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ఉపకార వేతనం కింద 80 మంది విద్యార్థులకు రూ.13 లక్షలు అందించామని, వృద్ధాప్య పింఛన్ 697 మంది సభ్యులకు రూ.60 లక్షల పింఛన్ ఇప్పటి వరకు అందజేసినట్లు వివరించారు. వృద్ధాప్య పింఛన్ రూ.800 నుండి రూ.1000 పెంచినట్లు తెలిపారు. సంఘ సభ్యుల దహన సంస్కారాల నిమిత్తం 168 మంది సంఘ సభ్యులు చనిపోగా రూ.26 లక్షల అందజేశామన్నారు. సొసైటీ రూ .400 కోట్ల వ్యాపారం చేయగా రూ.7 కోట్ల 70 లక్షల నికర లాభంలో ఉన్నట్లు తెలిపారు. సభ్యుల సహకారంతోనే సంఘం అభివృద్ధి పథంలో నడుస్తుందని అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో సొసైటీ బలోపేతానికి మరింతగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జనరల్ మేనేజర్ ఎం.రామ్ రెడ్డి, సంఘ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# వనరుల దోపిడీని అరికట్టేదెప్పుడు అమాత్య?

**- ఎన్నికల ముందు ఇచ్చిన ఇసుక ఫ్రీ హామీ ఏమైంది?- పెద్దపల్లి ఎమ్మెల్యేకు సాధ్యమైన పని మీకెందుకు సాధ్యం కావడం లేదు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవిందర్**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 27 అక్షరం న్యూస్:**
ఈ ప్రాంతానికి సంబంధించిన వనరులన్నీ దోపిడీకి గురవుతున్నాయని ఎన్నికల ముందు ఊదరగొట్టిన మంత్రి వర్యులు వనరుల దోపిడీని ఎప్పుడు అరికడతారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శెంకేషి రవిందర్ ప్రశ్నించారు. శుక్రవారం సెంటినరీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంత ప్రజలకు ఇక్కడి వనరులన్నీ వినియోగించుకునేలా చేస్తా అని మాటిచ్చిన శ్రీధర్‌బాబు మాటలు నీటి మూటలయ్యాయని ఆయన ఆరోపించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు నియోజకవర్గ వ్యాప్తంగా సాండ్ ట్యాక్సీని రద్దు చేయించి ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు స్థానికుల అవసరాలకు ఇసుకను ఉచితంగా తీసుకెళ్లడానికి అనుమతి ఇప్పించారని ఆయన తెలిపారు. మరి ఒక ఎమ్మెల్యేకు ఇసుక ఫ్రీ ఇప్పించే అంశం సాధ్యమయినప్పుడు ముఖ్యమంత్రి తర్వాత ముఖ్యమంత్రిగా చెప్పుకునే శ్రీధర్‌బాబుకు మంథనిలో ఇసుకను ఫ్రీ ఇప్పించడం ఎందుకు సాధ్యం కావడం లేదని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ముందు హామీలిచ్చి ఎన్నికలయ్యాక నిర్లక్ష్యం వహించడం మంత్రికి పరిపాటిగా మారిందన్నారు. మంథనిలో సాండ్ టాక్సీ ద్వారా ట్రాక్టర్ యజమానులకు ఒక ట్రిప్‌ను మించి రాకపోవడంతో వారు డ్రైవర్ జీతం కూడా కట్టలేని పరిస్థితిలో ఉండగా మరోవైపు సాండ్ టాక్సీ ద్వారా ఇసుకను తెచ్చుకునే సామాన్య ఇంటి నిర్మాణదారులకు అధిక ధర పడుతూ దోపిడీకి గురవుతున్నారని ఆయన తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు ఆరు గ్యారంటీల్లాగే ఇసుక ఫ్రీ హామీని కూడా గాలికొదలకుండా తక్షణం పెద్దపల్లి ఎమ్మెల్యే అమలు చేయిస్తున్న తరహాలో ఇసుక ఫ్రీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, రైతుబంధు సమితి అధ్యక్షుడు మేదరవేని కుమార్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ ధర్ముల రాజసంపత్, నాగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో వ్యవసాయ ఉత్పత్తుల గురించి వివరించిన ఉపాధ్యాయులు

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎట్టకేలకు విద్యారంగంలో ఒక మార్పు సంభవించింది. ప్రపంచం మొత్తం వ్యవసాయ రంగం మీద ఆధారపడి పంటలు పండిస్తుండగా విద్యాబోధనలో మాత్రం వ్యవసాయం పంటల గురించి ఏమాత్రం బోధించే అవకాశాన్ని ఇంతకాలం ఇవ్వలేదు. ఇంటర్ తర్వాత అగ్రికల్చరల్ వ్యవసాయం గురించి ఒక డిగ్రీని రూపొందించారు. కానీ చిన్నతనంలోనే ఆర్థిక అక్షరాస్యత గురించి గానీ వ్యవసాయం గురించి గానీ ఏ లాంటి పాఠ్యాంశాలు ఉండేవి కావు. ప్రస్తుతం మారుతున్న కాలంలో ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు నిపుణులు కొంత చొరవ తీసుకొని కొత్త అంశాలను బోధిస్తున్నారు. ఈ క్రమంలో గోదావరిఖని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం 6వ తరగతి విద్యార్థులు సాంఘీక శాస్త్రం ప్రాజెక్ట్ పనిలో



భాగంగా వ్యవసాయ ఉత్పత్తులు, ధరలు వాటి గురించి ప్రత్యక్ష జ్ఞానం కలగడానికి గైడ్ టీచర్ జి. జగదీశ్వర్ విద్యార్థులు సేకరించిన వాటిని ఎగ్జిబిషన్గా ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. వివిధ రకాలైన ధాన్యం గింజలు వరిగింజలు, శనగలు, రాగులు, పెసలు, సజ్జలు, పసుపు, ఎండు మిర్చి, పచ్చిమిర్చి, పల్లి, మొక్కజొన్న, పచ్చజొన్నలు, కందులు, ఉలవలు, మినుములు మరియు వివిధ రకాలైన సీడ్స్, ఉత్పత్తులు ప్రదర్శనగా ఉంచారు. వాటి ధరలు, పండించే పద్ధతులు, కూరగాయల మార్కెట్ ధరలు ఆసక్తిగా తెలిపారు. వారు తెలుసుకున్న విషయాలను చర్చించారు. విద్యార్థులు అవగాహన చేసుకున్నారు. విద్యార్థుల ప్రదర్శనను ప్రదానో పాధ్యాయులు ఇజ్రాయిల్ అభినందించారు. ప్రత్యక్ష జ్ఞానం కలగడానికి ఇలాంటి ప్రాజెక్టు పనులు తోడ్పడతాయని హె. ఎం ఇజ్రాయిల్ తెలిపారు. గైడు టీచర్ జగదీశ్వర్ ను అభినందించారు. ప్రాజెక్ట్ గ్రూప్ సభ్యులుగా శివశంకర్, అమూల్య, వాసవి, హర్షిణి, నిత్య, జగదీష్, అభిరాజ, హర్షవర్ధన్, అరవింద్, రీత్విక్ వ్యవహరించారు.

# నిరుపేద కుటుంబానికి శ్రీ సీతారామ సేవా సమితి అండ

**- నిత్యావసర సరుకులు, 50 కిలోల బియ్యం పంపిణీ**



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఆపద, కష్టాల్లో ఉన్న వారికి ఒక్కరుగా అందించే సహాయం చిన్నదిగా ఉండొచ్చు. కానీ కొందరు కలిస్తే పెద్దమొత్తం అవుతుంది. ఎంతో భరోసానిస్తుంది.. గోదావరిఖనికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి ఎన్ టి పి సి అన్నపూర్ణ కాలనీకి చెందిన శ్రీ సీతారామ సేవా సమితి అండగా నిలిచింది. గోదావరిఖని ఎల్బీ నగర్ కు చెందిన మామిడి కుమార్ అనే వ్యక్తి ఇటీవల మరణించగా, వారి కుటుంబం పెద్దదిక్కును కోల్పోయి పూటగడక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇద్దరు పిల్లల చదువు, వారి పోషణ కోసం మృతుని భార్య కోమలి కూలి పని చేసుకుంటూ కష్టపడుతోంది. విషయం తెలిసిన శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ వెంటనే స్పందించారు. సేవా సమితి సభ్యుల సహకారంతో దాతలు అందించిన 50 కిలోల బియ్యం, రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను శుక్రవారం బాధితుల ఇంటికి వెళ్లి అందజేశారు. ధైర్యంగా ఉండాలని, శ్రీ సీతారామ సేవ సమితి అండగా ఉంటుందని గోలివాడ చంద్రకళ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఐత శివకుమార్, గోలివాడ చంద్రకళ, కంది సుజాత, ఐత పుష్ప, గాధం సరిత, మేడగొని స్వప్న, జనగామ రాజేశ్వరి, శంకర్, శ్రీనివాస్, జ్యోతి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మిస్తే..

## గత ప్రభుత్వం అమ్ముకుంది: మంత్రి పొన్నం





హైదరాబాద్: (అక్షరంన్యూస్)
కాంగ్రెస్ పార్టీ ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మిస్తే.. గత ప్రభుత్వం రూ.7,380 కోట్లకు అమ్ముకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. భారాస హయాంలో హైదరాబాద్‌పై పెట్టిన ఖర్చు వివరాలపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చే ప్రయత్నం చేశారా?అని ప్రశ్నించారు. పదేళ్ల అధికారంలో ఉన్నా వాటర్ లాగింగ్ సెంటర్లు అలాగే ఉన్నాయన్నారు. పాతబస్తీలో మెట్రోరైలు నిర్మాణాన్ని అడ్డుకు న్నారని విమర్శిం. చారు. 'మూసీ' నిర్వాసి తులకు అన్యాయం చేస్తున్నారన్న ప్రతిపక్షం ఆరోపణలను మంత్రి ఖండించారు.

# హైదరాబాద్‌లో పోస్టర్లు, బ్యానర్లు, కటౌట్లపై నిషేధం: జీహెచ్‌ఎంసీ




హైదరాబాద్: (అక్షరంన్యూస్)
నగరంలో పోస్టర్లు, బ్యానర్లు, కటౌట్లపై జీహెచ్‌ఎంసీ నిషేధం విధించింది. వాల్ పోస్టర్లతోపాటు గోడలపై రాతలను కూడా నిషేధించింది. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలీ ఉత్తర్వులు జారీ చేశారు.నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# చదరంగ విజేతలకు

## 25 లక్షల నజరానా ప్రకటించిన సీఎం

హైదరాబాద్: (అక్షరంన్యూస్)
చెస్ ఒలింపియాడ్‌లో స్వర్ణప తకాలు సాధించిన తెలంగాణ క్రీడా కారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.25 లక్షల చొప్పున ప్రోత్సా హకాలను ప్రకటించారు. భార తదేశం తరఫున తొలిసారి స్వర్ణపతకాలు సాధించిన క్రీడాకా రులు అర్జున్, ద్రోణవల్లి హారిక జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. వారిని అభినందించిన సీఎం.. రూ.25 లక్షల చొప్పున నజరానా ప్రకటిం చారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి చదరంగ విజేతలను



# అలా ఎలా కూలుస్తారు..?

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టు నోటీసులు



హైదరాబాద్: (అక్షరంన్యూస్)
హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్ (హైడ్రా) కమిషనర్ ఏవీ రంగనాథ్?కు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది.వచ్చే సోమవారం (సెప్టెంబర్ 30) వ్యక్తిగతంగా లేదా వర్చువల్‌గా కోర్టుకు హాజరు కావాలని హైకోర్టు ఆదేశించింది. కాగా, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, నాళాల పరిరక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హైడ్రాను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా హైడ్రా అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపుతోంది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో నిర్మించిన అక్రమ కట్టడాలను ఎక్కడికక్కడ నేలమట్టం చేస్తోంది. ఇందులో భాగంగానే ఇటీవల అమీన్‌పూర్‌లో ఓ భవనాన్ని హైడ్రా కూల్చివేసింది. అయితే, హైడ్రా నేలమట్టం చేసిన ఈ భవనంపై హైకోర్టులో కేసు నడుస్తోంది. దీంతో కోర్టులో విచారణ జరుగుతోన్న భవనాన్ని ఎలా కూల్చివేస్తారని హైడ్రా?పై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టులో విచారణ ఉన్న భవనాన్ని కూల్చివేడయంపై వచ్చే సోమవారం (సెప్టెంబర్ 30) వ్యక్తిగతంగా లేదా వర్చువల్‌గా కోర్టుకు హాజరు అయ్యి సమాధానం చెప్పాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్?ను హైకోర్టు ఆదేశించింది. కాగా, అక్రమ కట్టడాలపై హైడ్రా దూకుడు ప్రదర్శిస్తోన్న వేళ హైడ్రా కమిషనర్?కు హైకోర్టు నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది.

# సర్వే చేస్తున్న అధికారులపై మూసీ నివాసితుల దాడి




హైదరాబాద్: (అక్షరంన్యూస్)
మూసీ సుందరీకరణలో భాగంగా నదీ గర్భంతో పాటు పరివాహక ప్రాంతంలో ఉన్న ఇళ్లు, అపార్ట్‌మెంట్ల తొలగింపునకు చేపట్టిన 'ఆపరేషన్ మూసీ' మరింత ఉద్రిక్తంగా మారింది.సర్వే చేయవద్దంటూ నిరసన తెలుపుతున్న నివాసితులు ఈ రోజు (శుక్రవారం) సర్వే చేస్తున్న అధికారులపై దాడి చేశారు. దీంతో అధికారులు భయంతో పరుగులు తీశారు. ఆందోళనల్లో భాగంగా లంగర్ హౌజ్ ప్రాంత వాసులు హైడ్రాకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేపట్టారు. 'రేవంత్ రెడ్డి డౌన్ డౌన్' అంటూ నినాదాలు చేశారు. పెద్ద ఎత్తున గో బ్యాక్ నినాదాలు చేయడంతో అధికారులు వెనుదిరిగి వెళ్లిపోయారు.

మద్దతుగా నిలిచిన ఎంపీ..న్యూ మారుతి నగర్ కాలనీలో మూసీ బాధితులకు మద్దతుగా ఎంపీ ఈటల రాజేంద, బీజేపీ కార్పొరేటర్లు రోడ్డుపై బైఠాయించారు. ఈ ఆందోళన కొనసాగుతుండగానే మరోవైపు రెవెన్యూ అధికారులు ఇళ్లకు మార్కింగ్ చేశారు. దీంతో ఆగ్రహించిన స్థానిక బీజేపీ కార్పొరేటర్ నరసింహ గుప్తా, కాలనీ వాసులతో కలిసి గో బ్యాక్... గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. మార్కింగ్ చేయవద్దంటూ అధికారులను అడ్డుకున్నారు. వెనక్కి వెళ్లిపోవాలంటూ మీదకు ఎగబడడంతో అధికారులు వెనుదిరిగి వెళ్లిపోయారు.

హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి డ్రామా..హైడ్రా పేరుతో సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ డ్రామా ఆడుతుందని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారని, హైడ్రా నియామకం అయిన రోజే ఇదంతా డ్రామా అని తాను చెప్పానని ఆయన ప్రస్తావించారు. "మీ అధికారులు చెబుతున్న లెక్కల ప్రకారం చెరువులు, కుంటలు చుట్టూ ఉంది ప్రభుత్వ భూమి కాదు. ఏళ్లుగా ఉన్న వారి ఇళ్లను కూల్చవొద్దు. శత్రు దేశాల సైన్యాలు చేస్తున్న విధంగా కనికరం లేకుండా చేస్తున్నారు. జొన్నల బండ వద్ద ఇందిరాగాంధీ ఇచ్చిన పట్టాల భూముల్లోని నిర్మాణాలను కూల్చే పనులు చేస్తున్నారు. మూసీ నదిని సుందరీకరణ చేస్తే మాకు ఇబ్బంది లేదు. ఏనాడో భూమి కొన్న వాళ్లు ఇప్పటికీ ఈఎంఐలు కడుతున్నారు. లక్షలు పెట్టి కొన్న ఇళ్లకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామనడం సరికాదు. ఈ ప్రాంతాల్లో ఏనాడూ మూసీ నీరు రాలేదు. బస్తీ ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. నీ మాటలు నమ్మిన ఖర్మానికి ప్రజలకు ప్రశాంతత లేదు" అని అన్నారు.

విశ్వాసం ఉంటే వచ్చి కూర్చొని మాట్లాడు..ఖబర్దార్ రేవంత్.. ప్రజలను ఇబ్బంది పెట్టే పనులు మానుకోవాలంటూ ఈటెల రాజేందర్ హెచ్చరించారు. మూసీ కూల్చివేతల అంశంపై కేంద్రానికి నివేదిక ఇస్తామని అన్నారు. చట్టాలు, జడ్జీల మీద నమ్మకం లేకుండా పని చేస్తున్నారని, విశ్వాసం ఉంటే వచ్చి కూర్చొని మాట్లాడు అని ఈటెల అన్నారు. "చర్చ చేయి. నీ జాగీరు కాదు. ప్రజలు ఓట్లు వేస్తే సీఎం అయ్యావ్. ప్రజల మీద దౌర్జన్యం చేయడం సరికాదు. అవసరమైతే లక్షల మందితో చుట్టు ముడతాం. కోర్టు మెట్లు ఎక్కుతాం. బీజేపీ చూస్తూ కూర్చోదు. చస్తే ఇక్కడే చస్తాం కానీ ఇక్కడ నుంచి కదలము అంటున్నారు స్థానికులు. మాజీ ఆర్థిక మంత్రిగా చెప్తున్నా నీ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయింది. అప్పుల ఊబిలో కూరుకుపోయింది. మంత్రిగా పని చేసిన అనుభవం లేదు. పేద ప్రజల కన్నీళ్లతో అడుకుంటే పతనం తప్పదు" అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# పేదల కన్నీళ్లతో ఆడుకుంటే రేవంత్ ప్రభుత్వానికి పతనం తప్పదు..

## ఈటల రాజేందర్ మాస్ వార్నింగ్



హైదరాబాద్: (అక్షరంన్యూస్)
హైడ్రా పేరుతో రేవంత్‌రెడ్డి సర్కార్ డ్రామాలు ఆడుతోందని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శలు చేశారు. ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రాను నియమించిన రోజే ఇది డ్రామా అని చెప్పానని అన్నారు. హైడ్రా అధికారులు చెబుతున్న లెక్కల ప్రకారం చెరువులు, కుంటలు చుట్టూ ఉంది.. ప్రభుత్వ భూమి కాదని స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న పేదల ఇళ్లను కూల్చవద్దని ఎంపీ ఈటల రాజేందర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.చైతన్యపురి డివిజన్ న్యూ మారుతి నగర్ మూసీ పరిసర ప్రాంతాల్లో ఈటల రాజేందర్ ఇవాళ(శుక్రవారం) పర్యటించి బాధితులకు అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ... పేదలపై కనికరం లేకుండా రేవంత్ ప్రభుత్వ చర్యలు ఉన్నాయని ధ్వజమెత్తారు. జొన్నల బండ వద్ద మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చారని వాటిని కూడా కూల్చేందుకు రేవంత్ ప్రభుత్వం పనులు చేస్తోందని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మూసీని సుందరీకరణ చేస్తే తమకు ఇబ్బంది లేదు... కానీ ఎన్నడో భూమి కొన్న వారు ఇప్పటికీ ఈఎంఐలు కడుతున్నారని తెలిపారు. లక్షలు పెట్టి కొన్న ఇళ్లకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామనడ భావ్యంకాదని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఈ ప్రాంతాల్లోకి ఏనాడూ మూసీ నుంచి వరద నీరు రాలేదని తెలిపారు. హైడ్రా పేరుతో రేవంత్ ప్రభుత్వం బస్తీ ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోందని ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ మాటలు నమ్మినందుకు ప్రజలకు ప్రశాంతత లేకుండా చేస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు.ఖబడ్దార్ రేవంత్.. ప్రజలను ఇబ్బంది పెట్టే పనులు మానుకోవాలని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వానికి ఈ అంశంపై నివేదిక ఇస్తామని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. చట్టాలు, జడ్జీల మీద నమ్మకం లేకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పని చేస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. తెలంగాణ రేవంత్ జాగిర్ కాదని... ప్రజలు ఓట్లు వేస్తే సీఎం అయ్యారన్న విషయం గుర్తుపెట్టుకుని మసలుకోవాలని ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. ప్రజల మీద దౌర్జన్యం చేయడం సరికాదని అన్నారు. అవసరమైతే లక్షలాది మందితో రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని వార్నింగ్ ఇచ్చారు. హైడ్రా విషయంలో హైకోర్టుకు వెళ్తామని.. తాము చూస్తూ కూర్చోమని ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చరించారు. బాధితులకు న్యాయం జరిగేలా రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ ఆర్థిక మంత్రిగా చెబుతున్నాను... రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయింది. అప్పుల ఊబిలో రాష్ట్రం కురుకుపోయిందని అన్నారు.పేదల కన్నీళ్లతో ఆడుకుంటే రేవంత్ ప్రభుత్వానికి పతనం తప్పదని ఎంపీ ఈటల రాజేందర్ వార్నింగ్ ఇచ్చారు.

# స్విస్ ఖాతాల జప్తు జరగలేదు.. హిండెన్‌బర్గ్ ఆరోపణలను ఖండించిన అదానీ గ్రూప్




అదానీ గ్రూప్‌పై అమెరికా షార్ట్‌సెల్లర్ కంపెనీ ఆరోపణలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఆ గ్రూప్‌తో సంబంధం ఉన్న 310 మిలియన్ డాలర్ల స్విస్ ఖాతాలను అక్కడి ప్రభుత్వం జప్తు చేసిందంటూ హిండెన్‌బర్గ్ ఆరోపించింది.అయితే, వీటిని అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార వార్తలని, కుట్రపూరితంగా ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టింది.అదానీ గ్రూప్‌తో సంబంధముందని చెబుతున్న కంపెనీలపై చేపట్టిన మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా, ఆరు స్విస్ ఖాతాల్లోని 310 మిలియన్ డాలర్ల (రూ.2,600 కోట్ల)కు పైగా నిధులను జప్తు చేసిందని స్విస్ వార్తా సంస్థ 'గోథమ్ సిటీ' తన కథనంలో పేర్కొంది. ఈ కథనానికి సంబంధించిన లింక్‌ను హిండెన్‌బర్గ్ 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. బ్రిటిష్ వర్జిన్ ఐలాండ్స్ (బీవీఐ), మారిషస్, బెర్ముడా వంటి పన్ను తక్కువగా ఉండే దేశాల్లోని ఆఫ్‌షోర్ ఫండ్‌లలో పలు ఆర్థిక అవకతవకలు జరిగాయని.. ఈ సంస్థలే 2021లో అదానీ షేర్లలో పెట్టుబడులు పెట్టాయని దర్యాప్తు వెల్లడించినట్లు ఆ కథనం పేర్కొందని హిండెన్‌బర్గ్ రాసుకొచ్చింది. ఆయా దేశాల్లోని ఫండ్‌లలో అదానీ గ్రూప్ ప్రతినిధి ఒకరు ఎలా పెట్టుబడులు పెట్టారన్నదీ, ఇటీవల విడుదలైన స్విస్ క్రిమినల్ కోర్టు రికార్డుల్లో ఉందని ఆరోపించింది. దీంతో ఈ పోస్ట్ కాస్తా వివాదాస్పదమైంది.ఈ క్రమంలోనే హిండెన్‌బర్గ్ ఆరోపణలపై అదానీ గ్రూప్ స్పందిస్తూ అధికారిక ప్రకటన విడుదల చేసింది. "ఆ నిరాధార ఆరోపణలను మేం నిస్సందేహంగా తిరస్కరిస్తున్నాం. అదానీ గ్రూప్ ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ ఏ స్విస్ కోర్టు విచారణను ఎదుర్కోవడం లేదు. మా కంపెనీ ఖాతాలపై ఏ అధికారులు కూడా న్యాయపరమైన చర్యలు తీసుకోవట్లేదు. ఆ కథనంలో పేర్కొన్న ఉత్తర్వుల్లోనూ మా గ్రూప్ కంపెనీల గురించి స్విస్ కోర్టు ప్రస్తావించలేదు. అంతేగాక, ఖాతాలకు సంబంధించిన వివరణ ఇవ్వాలంటూ మాకు ఎలాంటి నోటీసులు రాలేదు. మా విదేశీ ఖాతాలు పారదర్శకమైనవి. చట్టాలకు అనుగుణంగా మేం వాటిని నిర్వహిస్తున్నాం" అని అదానీ గ్రూప్ స్పష్టం చేసింది.హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలు అసంబద్ధం, అహేతుకమైనవి అని అదానీ గ్రూప్ తమ ప్రకటనలో పేర్కొంది. తమ కంపెనీ పరువుకు భంగం కలిగించేందుకు, మార్కెట్ విలువపై కోలుకోలేని నష్టాన్ని కలిగించేందుకే కావాలని కుట్రపూరితంగా ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టింది. ఈ ఆరోపణలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని వెల్లడించింది.

# ఫ్లాట్‌గా ప్రారంభమైన దేశీయ మార్కెట్ సూచీలు

అంతర్జాతీయ మార్కెట్లోని మిశ్రమ సంకేతాల నడుమ దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. ఉదయం 9:30 గంటల సమయంలో సెన్సెక్స్ 188 పాయింట్లు కుంగి 82,773 వద్ద కొనసాగుతోంది.నిఫ్టీ 62 పాయింట్లు తగ్గి 25,326 వద్ద ట్రేడవుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.92 వద్ద ప్రారంభమైంది.నిఫ్టీ50 సూచీలో ఏషియన్ పెయింట్స్, దివీస్ ల్యాబ్స్, బజాజ్ ఫైనాన్స్, ఎంఅండ్ఎం, అదానీ ఎంటర్‌ప్రైజెస్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, ఐటీసీ, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. టాటా మోటార్స్, టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, హిందాల్కో, నెస్లే, ఇండసిండ్ బ్యాంక్, బజాజ్ ఆటో, విప్రో, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, గ్రాసిమ్ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.32 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2597 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అమెరికా మార్కెట్లు గురువారం లాభాలతో ముగిశాయి. నేడు ఆసియా-పసిఫిక్ సూచీలు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి. గురువారం నాటికి విదేశీ సంస్థాగత మదుపర్లు నికరంగా రూ.7,695 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేయగా.. దేశీయ సంస్థాగత మదుపర్లు నికరంగా రూ.1,801 కోట్ల షేర్లను కొనుగోలు చేశారు.




# బిజినెస్

## వేల సంఖ్యలో టీసీఎస్ ఉద్యోగులకు ఐటీ శాఖ పన్ను నోటీసులు




ప్రముఖ ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆదాయపు పన్ను శాఖ పన్ను డిమాండ్ నోటీసులు పంపింది.సుమారు 30 నుంచి 40 వేల మందికి ఈ నోటీసులు అందినట్లు సమాచారం. మూలం వద్ద పన్ను కోతవిషయంలో వ్యత్యాసాలు ఉండడమే దీనికి కారణమని భావిస్తున్నారు. రూ.50 వేల నుంచి రూ. లక్ష వరకు పన్ను చెల్లించాలని ఆదాయపు పన్ను శాఖ ఆయా నోటీసుల్లో పేర్కొన్నట్లు ఓ ఆంగ్ల పత్రిక తన కథనంలో పేర్కొంది.సాఫ్ట్‌వేర్‌లో పొరపాటు వల్ల టీడీఎస్‌కు సంబంధించి వివరాలు ఆదాయపు పన్నుశాఖ పోర్టల్‌లో సరిగా అప్‌డేట్ కాకపోవడమే ఈ పరిస్థితికి కారణమని తెలుస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి పన్ను చెల్లింపుదారులు చెల్లించిన టీడీఎస్‌కు ఎలాంటి రికార్డులూ లేకపోవడంతో ఐటీ చట్టం సెక్షన్ 143 (1)కి లోబడి సెప్టెంబర్ 9న ఐటీ శాఖ ఈ నోటీసులు జారీ చేసింది. దీంతో ఉద్యోగులకు రావాల్సిన రిఫండ్లు సైతం నిలిపివేసినట్లు సమాచారం.ఐటీ శాఖ నోటీసులపై స్పందించిన టీసీఎస్.. అంతర్గతంగా ఉద్యోగులకు సమాచారం చేరవేసింది. ఈ నోటీసులకు స్పందించి ఎలాంటి చెల్లింపులూ చేయొద్దని సూచించింది. సంస్థ నుంచి తదుపరి సూచనలు వచ్చేంతవరకు ముందుకెళ్లొద్దని పేర్కొంది. ఈవిషయమై ఆదాయపు పన్ను శాఖ అధికారులతో చర్చిస్తున్నామని, త్వరలోనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అంతర్గతంగా సమాచారం చేరవేసినట్లు తెలిసింది.

# బాబోయ్... ఏమిటీ మోత..!

కాలుష్యం అన్నమాట వినగానే దట్టంగా కమ్ముకున్న నల్లని పొగా, రసాయనాల వాసనలూ గుర్తొస్తాయి. కానీ చాపకింద నీరులా మరో కాలుష్యమూ వ్యాపిస్తోంది. మనకు తెలియకుండానే మన ఆరోగ్యాలను కబళిస్తోంది.అవును... వాయుకాలుష్యం లాగే శబ్దకాలుష్యమూ ప్రాణాంతకమే! ఇది ఏకంగా గుండెకే గురిపెడుతుంది మరి!శబ్దం లేనిదే మనిషి లేడు.అమ్మ కడుపులో పడింది మొదలు ఆఖరిశ్వాస వరకూ గుండె లబ్‌డబ్‌లు మనిషిని అంటిపెట్టుకుని ఉండే చప్పుడు.మాట్లాడితే... అది ఏ భాష అయినా, అర్థం కావాలంటే ఉచ్చారణ బాగుండాలి.ఏ పదాన్ని ఎక్కడ ఒత్తి పలకాలో, ఎక్కడ తేల్చాలో తెలియాలి.పాట పాడితే శ్రుతీ లయా ఉండాలి. సహవాయిద్యాల తోడుండాలి.శుభకార్యానికి బాజా భజంత్రీలు కావాలి. పండుగలూ వేడుకలూ వస్తే బాణసంచా కాల్చాలి. డప్పు మోగించాలి.అసలు శబ్దం లేనిదెక్కడ..! మనిషి ఎక్కడ ఉంటే అక్కడ ఏదో ఒక శబ్దం ఉంటుంది.కానీ... అన్ని శబ్దాలూ మనకు నచ్చుతాయా?నచ్చకపోవడమే కాదు, ప్రాణాంతకంగా మారుతున్న శబ్దాలూ ఎన్నో ఉన్నాయి. కొన్నేళ్ల క్రితం అమెరికాలో ఒక సర్వే చేశారు. మీ చుట్టుపక్కల మీకు నచ్చని విషయం ఏమిటీ అని అడిగితే 'ఇరుగూపొరుగూ కుటుంబాలు చేసే శబ్దం' అని చెప్పారట ఎక్కువమంది. సామాజికంగా అక్కడ ఎన్నో నియమాలుంటాయి. క్రమశిక్షణను అతిక్రమిస్తే జరిమానాలూ ఉంటాయి. అయినా అలా చెప్పారంటే- శబ్దం అంత ఇబ్బంది కలిగిస్తుంది మరి.చీటికీ మాటికీ తలనొప్పి వస్తోంటే కారణమేంటో అని పరీక్షలన్నీ చేయించుకుంటాం కానీ ఇంటెదురుగా ఆర్నెల్లుగా సాగుతున్న అపార్ట్‌మెంట్ నిర్మాణం తాలూకు చప్పుళ్లే దానికి కారణమని ఊహించం.కడుపులో గడబిడగా ఉంటే- పడనివి ఏమీ తినలేదే అని జుట్టు పీక్కుంటాం కానీ టపాకాయల మోత కడుపులో సృష్టిస్తున్న అలజడి అదని గుర్తించలేం.పాతికేళ్ల కుర్రాడి గుండె హఠాత్తుగా ఆగిపోతే- మాయదారి రోగాలని నిట్టూరుస్తాం కానీ పెళ్లి వేడుకకని పెట్టిన డీజే మోత ఆ గుండెని గట్టిగా తాకిందని అస్సలు అనుకోం.వాయుకాలుష్యమైతే శ్వాస సమస్యలు వస్తాయి కాబట్టి వెంటనే తెలుస్తుంది. నీటి కాలుష్యమైతే అప్పటికప్పుడు జీర్ణవ్యవస్థమీద ప్రభావం పడుతుంది కాబట్టి గబుక్కున ఆస్పత్రికి వెళ్తాం. కానీ శబ్దకాలుష్యం అలా కాదు. దాని ప్రభావాన్ని ప్రత్యక్షంగా చూపలేం కాబట్టి అది నిర్లక్ష్యానికి గురవుతోంది. సైలెంట్ కిల్లర్‌లా వ్యాపిస్తోంది.శబ్దాన్ని డెసిబెల్స్‌లో కొలుస్తారు. మన చుట్టూ ఉండే వాతావరణంలో రకరకాల శబ్దాలుంటాయి. అవి 20 డెసిబెల్స్ దాటనంతవరకూ మనిషి చెవికి ఆహ్లాదం కలిగిస్తాయి. పక్షుల కిలకిలారావాలూ వానజల్లులూ ఆకుల గలగలల్లాంటివి ఆ కోవలోకి వస్తాయి. మామూలు సంభాషణ 30- 50 మధ్య ఉండవచ్చు. అదే గట్టిగా ఓ ఉరుము ఉరిమితే 120 డెసిబెల్స్‌లో విన్పిస్తుంది. ఇవి ప్రకృతిసిద్ధమైన శబ్దాలు.



# మజ్జిగ అన్నం తింటే ఇన్ని సమస్యలు దూరమవుతాయా..



పెరుగు అన్నం అంటే చాలా మందికి ఇష్టం. ఎంతో ఇష్టంగా తింటూ ఉంటారు. చిన్న పిల్లలే కాదు.. పెద్ద వాళ్లు కూడా చాలా ఇష్టంగా పెరుగు అన్నం తింటూ ఉంటారు.పెరుగు అన్నం తినడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది. శరీరానికి కావాల్సిన పోషకాలు లభిస్తాయి. అయితే పెరుగు అన్నం కంటే మజ్జిగ అన్నం తినడమే ఆరోగ్యానికి మరింత మంచిదట. మజ్జిగ శరీరాన్ని చల్లబరుస్తుంది. డీహైడ్రేట్ కాకుండా చేస్తుంది. కండరాలు ఆరోగ్యంగా, బలంగా, దృఢంగా ఉండేందుకు మజ్జిగ చాలా మంచిది. ఇందులో క్యాల్షియం కూడా మెండుగా లభిస్తుంది. దీని వలన దంతాలు, ఎముకలు బలంగా ఉంటాయి. మజ్జిగ అన్నంలో విటమిన్ బి12, ల్యాక్టిక్ యాసిడ్ లభిస్తాయి. ఇవి పొట్ట సమస్యలు రాకుండా చేస్తాయి. ఇతర లాభాలు కూడా చాలా ఉన్నాయి. మరి పెరుగు అన్నం తినడం వల్ల ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇప్పుడు చూద్దాం.చర్మ ఆరోగ్యానికి మంచిది:మజ్జిగ అన్నం తినడం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది. ఇది చర్మ కణాలను పునరుత్పత్తి చేసేందుకు సహాయ పడుతుంది. దీని కారణంగా చర్మం కాంతివంతంగా ఉంటుంది. ముడతలు తగ్గి.. యవ్వనంగా ఉంటారు. మజ్జిగ తాగితే చర్మం మృదువుగా మారుతుంది. మజ్జిగ అన్నంత తింటే ముఖం మెరుస్తూ ఉంటుంది.ఎముకలు బలంగా:మజ్జిగ అన్నం తినడం వల్ల ఎముకలు గట్టి పడతాయి. ఎముకలు బలహీనంగా ఉండి బాధ పడుతున్నవారు మజ్జిగ అన్నం తింటే చాలా మంచిది. ముఖ్యంగా చిన్న పిల్లలకు ప్రతి రోజూ మజ్జిగ అన్నం పెట్టడం వల్ల వారు ఎదుగుదల సవ్యంగా ఉంటుంది. ఎముకలు బలంగా మారతాయి. దంతాలు కూడా దృఢంగా ఉంటాయి.కండరాలు ఆరోగ్యం:పిల్లలు, పెద్దలు ప్రతి రోజూ మజ్జిగ అన్నం తింటే కండరాలు కూడా బలంగా మారతాయి. కండరాలు బలంగా ఉంటే.. ఎలాంటి నొప్పులు రాకుండా ఉంటాయి.గుండె ఆరోగ్యం:మజ్జిగ అన్నం తినడం వల్ల గుండె కూడా ఆరోగ్యంగా పని చేస్తుంది. మజ్జిగలో ఉండే పొటాషియం.. రక్త పోటును నియంత్రించి, గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. తల నొప్పి కూడా తగ్గుతుంది.శరీరానికి చల్లదనం ఇస్తుంది:మజ్జిగ అన్నం తినడం వల్ల శరీరానికి చల్లదనం కలుగుతుంది. ముఖ్యంగా ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు మజ్జిగ అన్నం తినడం చాలా మంచిది. ఇది బాడీ కూల్ చేయడంతో పాటు బాడీ డీహైడ్రేషన్‌కి గురి కాకుండా చేస్తుంది. పొట్ట ఆరోగ్యం:మజ్జిగ అన్నం తినడం వల్ల జీర్ణ క్రియ అనేది బాగా మెరుగు పడుతుంది. ఇందులో లాక్టిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణ క్రియను మెరుగు పరిచేందుకు కీలక పాత్ర పోషిస్తుంది. అలాగే పేగుల ఆరోగ్యాన్ని కూడా పెంచుతుంది. ఆహారం త్వరగా జీర్ణమయ్యేలా చేసి.. మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది.

# బాలింతల ఎముకలకి అంత బలం... ఎలా?

శాస్త్రవేత్తలకి ఇప్పటిదాకా ఇదో మిస్టరీ. కాన్పయ్యాక స్త్రీల ఎముకల్లోని క్యాల్షియమే పోషకాలు నిండిన తల్లిపాలగా మారుతుంది. మరి క్యాల్షియం అంతగా వినియోగమవుతున్నప్పుడు ఎముకలు గుల్ల బారాలి కదా...అలా జరగదు. అంతేకాదు, పాలిచ్చే తల్లుల్లో- మనుషుల్లో ఎముకల గట్టిదనానికి తోడ్పడే ఈస్ట్రోజన్ హార్మోన్ స్రావం కూడా తగ్గుతుంది. ఈ రెండు కారణాలవల్ల ఎముకలు బలహీనం కావాలి... కానీ వాటి సాంద్రత ఏదో కొంత తగ్గడం తప్ప తల్లులకి మరే సమస్యా ఉండదు.తగ్గిన సాంద్రత కూడా పాలివ్వడం ఆపేసిన ఆరేడు నెలల్లో సర్దుకుంటుంది. ఇదెలా సాధ్యమవుతోందన్న దానిపైన శాస్త్రవేత్తలు ఎప్పటి నుంచో పరిశోధనలు చేస్తూ వస్తున్నారు. తాజాగా యూనివర్సిటీ ఆఫ్ క్యాలిఫోర్నియాకి చెందిన పరిశోధకులు ఛేదించారు. బాలింతల్లో 'ఈస్ట్రోజన్ హార్మోను ఇక విడుదలకాదు!' అన్న విషయం మెదడుకి చేరగానే అది మరో ప్రత్యేక హార్మోన్‌ని విడుదల చేస్తోందట.దానికి 'సీసీఎన్3' అని పేరుపెట్టారు శాస్త్రవేత్తలు. దాంతో ఇప్పుడు- ఎముకల్ని గుల్లబార్చే ఆస్టియోపొరోసిస్ వంటి తీవ్ర వ్యాధులకి దీన్ని చికిత్సగా ఉపయోగి ంచబోతున్నారట. ఈ హార్మోన్‌ను వేరుచేసి ఎముకలు విరిగిన ఎలుకలపైన ప్రయోగిస్తే... 240 శాతం సత్ఫలితాల



# సమగ్రాభివృద్ధి తుమ్మల ధ్యేయం..





**- ఖమ్మం కార్పొరేషన్ చైర్ పర్సన్ నీరజ**

**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 27( అక్షరంన్యూస్):** ఖమ్మం నగర సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు పనిచేస్తున్నారని ఖమ్మం నగరపాలక సంస్థ చైర్ పర్సన్ పునుకొల్లు నీరజ తెలిపారు. ప్రజా సమస్యలన్నింటిని కాంగ్రెసు సర్కార్ పరిష్కరిస్తుందన్నారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజా సమస్యలు తమ దృష్టికి రాగానే వెను వెంటనే చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు సూచనల మేరకు కళ్యాణ లక్ష్మి చెక్కులను 31,33,34,35,46,48 డివిజన్లలో పంపిణీ చేశామన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ తుమ్మల యుగేందర్ ఏ బ్లాక్ అధ్యక్షులు యర్రం బాలగంగాధ తిలక్, స్థానిక కార్పొరేటర్లు మరియు కాంగ్రెస్ నాయకులు రుడవత్ రమాదేవి, బాణాల లక్ష్మణ్,బెడదం సత్యనారాయణ, సింగం అంజయ్య, తల్లాడ రమేష్, లక్కీ ఉపేందర్, సాధే శంకర్, నల్లపు శ్రీనివాస్,ప%శీ%డు , వెంకన్న, ఎస్ కె .రజ్జి,బోజడ్ల సత్యనారాయణ, మ%శీ%గ, రవి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఏన్కూర్ జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులకు సైకిల్ పంపిణీ







**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 27( అక్షరంన్యూస్):** శాంతినగర్ జూనియర్ కాలేజీ ఖమ్మం నందు తానా ఫౌండేషన్ ఆదరణ కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు దూరంగా ఉన్న ప్రాంతాల నుండి వస్తున్న విద్యార్థులకు సైకిళ్ళు తానా ఫౌండేషన్ చైర్మన్ శశికాంత్ వల్లేపల్లి దాత సునీత కాట్రగడ్డ జ్ఞాపకార్థం జడ్పీహెచ్ఎస్ ఏనుకూరు విద్యార్థులకు 15 సైకిళ్లు పంపిణీ చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరాకుల సైదయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మల యుగంధర్ ,తాన చైర్మన్ శశికాంత్, రామకృష్ణ ,బండి నాగేశ్వరరావు, రాజేశ్వరి , ఉపాధ్యాయులు వర్జీనియా, ప్రసాదులు పాల్గొన్నారు.

# ప్లే బ్యాక్ టు సొసైటీ అనే నినాదం అందరూ ఆచరించాలి

**- ఎమ్మెల్యే జారె**
**- ఆపదలో ఉన్నవారిని మానవతాదృక్పదంతో ఆదుకోవాలి**
**- మూడు నెలల జీతాన్ని ఆపదలో ఉన్న వారికి విరాళంగా ఇస్తున్న.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట మండలం/ సెప్టెంబర్ 27 :- అక్షరం న్యూస్ :** ఇటీవల భారీ వర్షాలకు నష్టపోయిన వరద బాధితుల సహాయం కొరకు మూర్తజా కళాబృందం సాంస్కృతిక కళా ప్రదర్శన చేస్తూ విరాళాలు సేకరిస్తున్న సందర్భంగా ఆ బృందాన్ని గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ మూర్తజా బృందానికి అన్నివేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వరద బాధితులను ఆదుకోవడానికి తన రెండు నెలల జీతం ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించానని అలాగే మరొక నెల జీతం అశ్వారావుపేట నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు ట్రీట్మెంట్ కోసం ఉపయోగిస్తానని తెలిపారు. అలాగే ప్లే బ్యాక్ టు సొసైటీ అనే నినాదం అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు ఆచరించాలని ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం కళా ప్రదర్శనలో పాల్గొని పచ్చ జెండా ఊపి సహాయ కార్యక్రమ వాహనాన్ని ప్రారంభించారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 27/ అక్షరం న్యూస్ :** అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం జీవితకాలం కృషి చేసిన మహోనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి ఏర్వ సత్యనారాయణ, మైలార్ దేవ్ పల్లి డివిజన్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కాశీగారి యాదగిరిలు అన్నారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి వేడుకలను రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ భావన ఋషి కాలనీ శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. పద్మశాలి ప్రతినిధులు బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో తెలంగాణ విమోచన చేనేత రంగంలో ఆయన పాల్గొన్నారని గుర్తు చేశారు. ఉస్కెమూరి విజయ్ కుమార్, పగిడిమర్రి సూర్యనారాయణలు మాట్లాడుతూ.. రజాకార్లకు వ్యతిరేకంగా తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాటం చేసిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. కొంపల్లి జగదీష్, దొంత రాజు, మునగపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పేద ప్రజలకు అనేక సేవలందించి, బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేసిన కొండా లక్ష్మణ్ జీవితాశయాన్ని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఐక్యమత్యంతో ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దొంత రాజు, మునగపటి నర్సింహా, కైరంకొండ శ్రీను, సిద్దురాల రాజకుమార్, బండారి యాదగిరి, సిరిసల నారాయణ, కొంకటి ఆంజనేయులు, వాడిగాచర్ల మల్లేష్, యంజాల మహేష్ రాజ్ మామిడి యాదగిరి, ఏర్వ కుమారస్వామి, కోట శ్యాం, ఏర్వ మహేష్, గంజి శేఖర్, అరవింద్, గుజ్జరీ వెంకటేష్, బస శ్రీనివాస్ బిర్రు రాధాకృష్ణ, దసపతి రాజు, కైరం కొండా ప్రభు, గంజి రాజు, చెన్న నిరంజన్, కుకూడాలా రవీందర్, సామల యాదయ్య, మునగపటి నరసింహ, శిరసాల నారాయణ, వాడిగాచర్ల మల్లేష్, గుజ్జరీ వెంకటేష్ పాల్గొన్నారు.

# కెసిఆర్‌కు నమ్మకద్రోహం చేసిన కడియం





**- మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య సవాల్**

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) సెప్టెంబర్ 27 :** స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కట్లపాము లాంటివాడని, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి,మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్ గౌడ్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ గతంలో జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో జరిగిన పరిణామాల నేపథ్యంలో కెసిఆర్ ను నమ్మించి కడియం బిఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేయగా బిఆర్ఎస్ పార్టీని కార్య కర్తలు గ్రామగ్రామాన అహర్నిశలు కష్టపడి గెలిపిస్తే బిఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి కెసిఆర్ నమ్మకాన్ని వమ్ము చేసి తన స్వార్థ ప్రయోజనాల కోసం కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేరాడని అయన ఆగ్రహం వ్యక్తం చేసారు. కెసిఆర్ కు నమ్మకద్రోహం చేసిన కడియం శ్రీహరి రాజ్యాంగం పట్ల గౌరవం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలో తెలుసుకుందామని రాజయ్య సవాల్ విసిరారు, గత ఎన్నికల పరిణామాల దృష్ట్యా నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికలు కానీ, ఉప ఎన్నికలు గాని, ఎన్నికలు ఏవైన సరే నియోజకవర్గంలో గులాబీ పార్టీ జెండా ఎగరడం ఖాయం అని అయన ధీమా వ్యక్తం చేసారు.కేటి ఆర్ ఆలోచనలో భాగంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కొరకు నూతన కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది అని అయన తెలిపారు.నూతన కమిటీలో భాగంగా స్టేషన్ ఘనపూర్ బిఆర్ పార్టీ అధికార ప్రతినిధిగా గవ్వాని నాగేశ్వర్ రావు, రఘునాథపల్లి మండల కో ఆర్డినేటర్ గా ముసిపట్ల విజయ్,మండల అధికార ప్రతినిదిగా నూనె ముంతల యాకస్వామిని నియమించడం జరిగింది.ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ మారపాక రవి,నియోజకవర్గ నాయకుడు కట్ట మనోజ్ రెడ్డి, లీగల్ సెల్ కన్వీనర్ లోక్కుంట్ల సృజన్, పర్షి, సాంబ, రాములు, కావటి రాజయ్య, ముక్క పరుశరాములు, బొంగు ఐలయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గంపలగూడెం మీదుగా హైదరాబాద్‌కు బస్సు..

**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 27 (అక్షరంన్యూస్):** ది 29-09-2024 ఆదివారం నుండి హైదరాబాద్ సూపర్ లగ్జరీ బస్సు.. తిరువూరులో రాత్రి 8-45 కు సర్వీస్ నెంబరు 3828 తో బయలుదేరి, గంపలగూడెం, పెనుగొలను, నెమలి, పినపాక, వైరా, ఖమ్మం, సూర్యాపేట మీదుగా హైదరాబాద్ మియాపూర్ కు ఉదయం 05:15 కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సర్వీస్ నెంబరు 3829 తో రాత్రి 09:30 కి మియాపూర్ లో బయలుదేరి, అదే రూట్ లో నెమలి గంపలగూడెం మీదుగా , ఉదయం 06:00 గంటలుకు తిరువూరు చేరుకుంటుంది ఈ నూతన బస్సు సర్వీసును ఆ ప్రాంత ప్రజల వినియోగించుకోవలసినదిగా తిరువూరు డిపో మేనేజర్ ఏ. వేణు తెలియజేశారు. గమనిక:- డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం లోని ఆ ప్రాంత ప్రజల కోరిక మేరకు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, ఈ నూతన బస్సు సర్వీసును ఏర్పాటు చేశారు.

## ఘనంగా జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు..






**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 27( అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. కళాకారులు, చిన్నారులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో లకారం ట్యాంక్ బండ్ వద్ద శుక్రవారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో చిన్నారులు, వివిధ కళాకారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. సంప్రదాయ సంగీతంపై జాన్వీ, జోషిక, ప్రణ్య అనే చిన్నారులు చేసిన స్వాగత ప్రదర్శన, భవ్య, అంజని శ్రీ, పూర్ణిమ పార్థిక చిన్నారులు చేసిన సాంప్రదాయ నృత్యం, జానపద గీతాలపై హమీద్, స్వీటీ, లోహిత శ్రీ , శ్రీహిత రాజ్ ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. పర్యాటక వేడుకల సందర్భంగా సత్తుపల్లి ప్రాంతానికి చెందిన కళాకారుడు వెంకటేశ్వర్లు మాట్లాడే బొమ్మగా చేసిన హాస్య ప్రదర్శన వీక్షకులను విపరీతంగా అలరించి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సినీ గీతాలు పాడిన శేఖర్ బాబు, పావని ప్రదర్శన, చిన్నారులు ప్రదర్శించిన జానపద, శాస్త్రీయ నృత్యాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి బి. సుమన్ చక్రవర్తి, జిల్లా అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ సెప్టెంబర్ 27 / అక్షరం న్యూస్ :** దమ్మపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నందు స్వాతంత్ర సమరయోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఎంపీడీఓ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో కొండా బాపూజీ పాత్ర మరువలేనిది అన్నారు. బడుగు బలహీన వర్గాలకు అయన అందించిన సేవలు చిరస్మరణీయమని వేలాది మందికి ఉపాధి కల్పించిన ఘనత బాపూజీ కే దక్కుతుందన్నారు.

## పాఠశాలల ఆకస్మిక తనిఖీ



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 27/అక్షరంన్యూస్:**ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బాలబాలికల ప్రాథమికోన్నత పాఠశాలను శుక్రవారం మన్నే ప్రభాకర్ మునిసిపల్ క మిషనర్ శ్రీహరి రాజుతో కలిసిఆకస్మిక త నిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా పాఠ శాలలోని హాజరుపట్టికనుపరిశీలించివిద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడారు మధ్యాహ్న భోజనం తదితర అంశాలపై పాఠశాల హె డ్మాస్టర్ వడ్డే వెంకటేశ్వరరావుతో వివరాల ను అడిగి తెలుసుకున్నారు పాఠశాల పరి సరాలతో పాటు వంటగది తరగతి గదుల ను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాల ని సిబ్బందికి సూచించారు

## పరిసరాల పరిశుభ్రతకు అందరూ ఐక్యంగా పని చేయాలి

**- కౌన్సిలర్ శ్వేతా కిరణ్‌కుమార్**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 27/ అక్షరం న్యూస్ :** మన పరిసరాల పరిశుభ్రతకు అందరం ఐక్యంగా శ్రమించాలని 12 వ వార్డు కౌన్సిలర్ శ్వేతా కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా మణికొండ మున్సిపాలిటీ 12 వ వార్డులో గల అనంత పద్మనాభ స్వామి గుట్ట ప్రాంతంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. చెత్త, ప్లాస్టిక్, తదితర వ్యర్థాలను, పిచ్చి మొక్కలను పారిశుధ్ధ్య కార్మికులు తొలగించారు. ఈ పనులను మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ తో కలిసి కౌన్సిలర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ శ్వేతా కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. వార్డులో పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలన్నారు. అందరూ ఐక్యంగా శ్రమిస్తేనే స్వచ్ఛత సాధ్యమవుతుందని వివరించారు. కొండపైకి వచ్చే పర్యాటకులు మంచి ఆహ్లాదకరమైన ప్రకృతి అందాలు కలిగిన ఆలయ పరిసరాలను ఆస్వాదించాలన్నారు. చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు వేసి పర్యావరణాన్ని పాడు చేయవద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పురుషోత్తం, డిఇ దివ్య జ్యోతి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సంపత్, వార్డు అధికారి మల్లేష్, సూపర్వైజర్లు సాజిద్ , లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 27/ అక్షరం న్యూస్ :** అత్తాపూర్ డివిజన్ మూసీ పరివాహక ప్రాంతంలో ఏళ్ల తరబడిగా నివాసముంటున్న నిరుపేదలకు సీఎం రేవంత్ రెడ్డి తీరని అన్యాయం చేస్తున్నారని అత్తాపూర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి సాయి యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలను ఓ వైపు రియల్టరు డబ్బులు కట్టించుకుని బఫర్ జోన్ లో స్థలాలు ఇప్పిస్తే సీఎం రేవంత్ రెడ్డి నిలువనీడ లేకుండా చేస్తున్నారని అన్నారు. పేదల స్వప్నం సొంతిల్లు పిల్లలకు మంచి చదువులు వైభవంగా పెళ్లి చేయడమైతే రేవంత్ రెడ్డి దుర్మార్గాన్ని ప్రదర్శిస్తూ పేదలు ఆత్మహత్యలు చేసుకుని ప్రాణాలు తీసుకునే పరిస్థితులు కల్పిస్తున్నారన్నారు. మూసి పరివాహక ప్రాంతంలో ఉన్న పేదలకు ముందు డబుల్ బెడ్రూమ్ ఇల్లు ఇచ్చాకే వారు ప్రస్తుతముంటున్న స్థలాలు ఖాళీ చేయించాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేసి నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు..





**- మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో లకారం ట్యాంక్ బండ్‌పై కొండా లక్ష్మణ్ బాపూజీ కాశ్య విగ్రహం ఏర్పాటు..**

**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 27 (అక్షరంన్యూస్):** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ కోసం సర్వస్వం ధారపోసిన త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఖమ్మం నగర బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నగర పార్టీ అధ్యక్షుడు పగల నాగరాజు మరియు పార్టీ ముఖ్య నాయకులు ఆ మహనీయుడికి నివాళులు అర్పించారు. నగర పార్టీ అధ్యక్షుడు పగల నాగరాజు, సీనియర్ పార్టీ నాయకులు ఆర్.జె.సి కృష్ణ , బి రెడ్డి నాగచంద్రారెడ్డి మాట్లాడుతూ:- తెలంగాణ కోసం తపించిన బాపూజీ అడుగుజాడల్లో గతంలో కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని, ఆయన సేవలు నిరంతరం గుర్తుండాలన్న బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చరిత్ర భావితరాలకు తెలియజేసే లక్ష్యంతో వారి జయంతి మరియు వర్ధంతి వేడుకలను గత ప్రభుత్వంలో అధికారికంగా ఘనంగా నిర్వహిస్తూ వచ్చామని తెలిపారు. మూడు తరాల ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించారు. కన్న కల తీరకముందే తుదిశ్వాస విడిచారు.

అనేక ఉద్యమాల్లో క్రియాశీలకంగా నిలచిన బాపూజీ.. బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే పరమావధిగా తన సర్వస్వం ధారబోసారు. తన జీవిత కాలం అంతా ప్రజల కోసమే పరితపించారు. ఎన్నో ఏండ్లు జైలు జీవితం గడిపారు అని గుర్తు చేశారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేకత చొరవతో లకారం ట్యాంక్ బండ్ పై వారి కాశ్య విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం కూడా హర్షనీయమని వారు తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు చిరస్థాయిగా నిలిచే విధంగా రాష్ట్రంలోని వివిధ జిల్లా పరిషత్ పాఠశాలకు కీలక భవనాలకు, వివిధ బిల్డింగ్ బ్లాక్ లకు వారి పేరును నామకరణం చేయడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కార్పొరేటర్ దండా జ్యోతి అయ్యప్ప రెడ్డి, తెలంగాణ ఉద్యమకారులు సుబ్బారావు, పగడాల నరేందర్,లింగబోయిన సతీష్,లీగల్ సెల్ సుగుణ రావు, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, నగర ప్రచార కార్యదర్శి షకీన,నగర మైనార్టీ అధ్యక్షుడు శంషుద్దీన్, 21 వ డివిజన్ ఇన్ చార్జి షేక్ ఉస్మాన్,తోలుపునురి దానయ్య గౌడ్ ,అసిఫ్ మొహమ్మద్,కందాల వీరందర్ గౌడ్ తోడేటి లింగరాజు ,మోటే కుమార్,చిలుమూరి కోటి,వెంకట్ ,తిరుమల్ ,బిఎస్ ఎన్. రెడ్డి,పెద్ద మల్లేశం , ఎస్ కె. మదార్,కొచ్చర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చరిత్రలో ఆచార్య బాపూజీ అజరామరం... మాజీ ఎంపీ నామ



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 27 (అక్షరంన్యూస్):** తెలంగాణ తొలి తరం ఉద్యమ నాయకులు, తెలంగాణ బోళాతనానికి నిలువుటద్దం, ఉద్యమాల ముద్దుబిడ్డగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ చరిత్రలో అజరామరమని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. జీవితమంతా తెలంగాణ పక్షమే వహించిన ఆచార్య బాపూజీ, తన చివరి శ్వాస వరకూ తెలంగాణ కోసం శ్వాసించారని నామ గుర్తుచేశారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా యావత్ తెలంగాణ సమాజం బాపూజీకి ఘన నివాళులు అర్పించడం మనందరి కర్తవ్యమని నామ అన్నారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి బడుగు వర్గాల గళం దాకా దశాబ్దాల ఉద్యమ జీవితం ఆయనది అని ఆయన అన్నారు. నిజాం పాలనపై యుద్ధం చేసిన ధీరుడు, భారత స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటంలో భాగస్వామిగా ఉండటమే కాకుండా, తెలంగాణ సమస్యలపై ప్రత్యేక దృష్టిపెట్టిన నాయకుడని, అందుకే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పట్ల అవిశ్రాంత శ్రద్ధ చూపించారని నామ పేర్కొన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో, నిరంకుశ నిజాం పాలన వ్యతిరేక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న ఆచార్య బాపూజీ, తెలంగాణ కోసం మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని గుర్తుచేశారు. నేడు ఆయన జయంతి సందర్భంగా బాపూజీ స్మరణ మనందరి కర్తవ్యమని మాజీ ఎంపీ నామ అన్నారు.

## వైరా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు..



**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 27 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపల్ కార్యాలయం నందు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు నివాళులర్పించారు. మున్సిపల్ కమిషనర్ చింత వేణు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు సిబ్బంది పాల్గొన్నారు.మున్సిపల్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం కృషి చేసిన తొలి తరం ఉద్యమకారుడు,క్విట్ ఇండియా పోరాటం, గైర్ ముల్కి ఆందోళన, తెలంగాణ ఉద్యమంలో తమదైనపాత్రపోషించినస్వాతంత్ర్య సమరయోధులు,తెలంగాణ ఉద్యమకారుడు,బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తి కొండా లక్ష్మణ్ అని వారి సేవలను గుర్తు చేసుకున్నారు.

## రైతులు ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేయాలి



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 27 (అక్షరంన్యూస్):** ముదిగొండ గ్రామంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ కళాశాల, ఆశ్వారావుపేట విద్యార్థులు గ్రామీణ భాగస్వామ్య విశ్లే షణాత్మక సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సదస్సులో గ్రామంలో వివిధ రైతులు పండించిన పంటల నమునా మరియు పండించే విధానంలో మెలుకువలు, నేలల రకాలు, ఏ నేలలలో ఏ పంటలు పండించాలి, పండించేటప్పుడు ఎదురయ్యే సమస్యలను ఏ విధంగా అధిగమించాలో కళాశాల విద్యార్థులు విశ్లేషణాత్మకంగా రైతులకు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో శ్రీధర్, కె వి కె వైరా శాస్త్రవేత్తలు డాక్టర్ జెస్సి సునీత ,డాక్టర్ ఫణి శ్రీ ,జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు వి .శ్రీ పవన్ కుమార్ ,వి,భూమరాజ్ ,బి .అఖిల్ ,వై .మణికంఠ, డి .పవన్ కుమార్ మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైరా లయన్స్ క్లబ్ నుండి కుట్టు మిషన్ వితరణ..



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 27 (అక్షరంన్యూస్):** వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 5వ వార్డు కౌన్సిలర్ లయన్ మాదినేని సునీత సహకారం తో మునగంటి రమ అనే నిరుపేద మహిళకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరావు చేతుల మీదగా వైరా సాయిబాబా మందిరం లో శుక్రవారం కుట్టు మిషన్ అందించారు. కౌన్సిలర్ మాదినేని సునీత మాట్లాడుతూ వైరా లయన్స్ క్లబ్ నుండి అనేక మందికి కుట్టు శిక్షణ తీసికొన్న మహిళలకు జీవనోపాధి కోసం కుట్టు మిషన్ లు అందించామని తెలిపారు. సంవ త్సర కాలం లో క్లబ్ నుండి దాదాపు 180 కి పైగా కుట్టు మిషన్ లు మహిళలకు లు అంది%శీ%చామని తెలిపారు.మహిళలుకు కుటుంబ పోషణ కోసం క్లబ్ ద్వారా అందించిన మిషన్లను ఉపయోగించుకుంటున్నారని సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ దాస్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడకండి అండగా ఉంటా...

**- మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి**




**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 27 (అక్షరంన్యూస్):** తిరుమలయ పాలెం మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భాష బోయిన వీరన్నను వారి స్వగ్రామం జల్లేపల్లి లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలిసి మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పరమార్శించి కుటుంబ సభ్యులకి ధైర్యం చెప్పారు. అధికార పార్టీ నాయకులు పోలీసులపై ఒత్తిడి చేసి కేసులు పెట్టి వేధిస్తున్నారని ఇలాంటి సంస్కృతి మంచిది కాదని పోలీసులు తమ విధులు న్యాయబద్దంగా నిర్వహించాలని అలాగే పార్టీ కార్యకర్తలు ఎలాంటి భయాందోళనకు గురి కావద్దని తాను అండగా ఉంటానని ఏ అవసరం వచ్చినా అర్ధరాత్రి అయినా ఫోన్ చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని అధికార పార్టీ నాయకులు గుర్తించాలని ప్రతిపక్ష పార్టీ నాయకులను ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరించొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల అధ్యక్షుడు వీరయ్య, చావా వేణు, ఆర్మీ రవి, కొప్పుల ఉపేందర్ రెడ్డి రంగాపురం బాలకృష్ణ గౌడ్ బోడ మంచా నాయక్ తో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ...





**- అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయాన్ని స్వర్గీయ సురవరం ప్రతాపరెడ్డి పేరుగా మార్చటాన్ని నిరసిస్తూ అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిరసన...**

**- తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాసరావు కి వినతిపత్రం..**



**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 27 (అక్షరంన్యూస్):** వైరా నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలోని అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయాన్ని స్వర్గీయ సురవరం ప్రతాపరెడ్డి పేరుగా మార్చటాన్ని నిరసిస్తూ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాసరావు కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి వనమా,విశ్వేశ్వరరావు, ఆర్యవైశ్య మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్,డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, నూకల శ్రీనివాసరావు, గజ్జల కృష్ణమూర్తి,కెవి సుబ్బారావు,మిట్టపల్లి సత్యంబాబు,నూకల ప్రసాదరావు, వజినేపల్లి చక్రవర్తి,కొల్లా రాంబాబు , మిట్టపల్లి రాఘవరావు , మిట్టపల్లి నాగి, కొదుమూరి రవి , మిట్టపల్లి రమణ, ఎంద్రపుడి శంకర్,దారా కృష్ణారావు, కొమిరిశెట్టి శ్రీధర్, కొప్పురావు శబరినాథ్, మిట్టపల్లి నాగేశ్వరరావు, వజినేపల్లి రమణ, దాసపాటి రవి,రాయల నారాయణరావు,తాటికొండ రాము, కొత్తూరి రమణ, పేనుకొండ రామారావు, దొడ్డా సుధాకర్, గంగాధర్, మాలే తేజ , కిషోర్,గ్రంధి లక్ష్మీనరసయ్య , మిట్టపల్లి శ్రీనివాసరావు, వజినేపల్లి రవి,మిట్టపల్లి నరసింహారావు , గజ్జల నాగేశ్వరరావు,గజ్జల భాస్కర్, రాయల ప్రసాద్,మిట్టపల్లి విజయ్,రంగా రమేష్,కొనతం రాజారావు,మొర్రిశెట్టి జనార్ధన్ , మిట్టపల్లి నాగేంద్రబాబు, కటకం బిక్షమయ్య , జల్లా అవినాష్ ,చెల్లా వెంకటరమణ, సముద్రాల మురళి, తెల్లాకుల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ వర్కర్లకు మండల పరిషత్ అధికారులకు వైద్య పరీక్షలు..







**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 27 (అక్షరంన్యూస్):** తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ నందు పనిచేయుచున్న మల్టీపర్పస్ వర్కర్లకు వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు .పంచాయతీ నందు పనిచేయుచున్న కార్యదర్శి వారి సిబ్బంది అందరికీ రక్త పోటు దయాబెటిక్ మరియు వివిధ వ్యాధుల నిర్ధారణ కోసం రక్త నమోనా సేకరణ జరిగింది తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని అనగా మాంసాహారం మద్యం ధూమపానం మొదలైన వాటికి దూరంగా ఉంటూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకున్నట్లయితే ఎటువంటి వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు ముందస్తుగా తీసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రమౌళి, ఎంపీఈఓ శ్రీదేవి, మేజర్ పంచాయతీ ఈవో కృష్ణారావు, హెల్త్ సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య, ఏఎన్ఎంలు నిర్మల కుమారి, పంచాయతీ సిబ్బంది వేలాద్రి, చాంద్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలకు భద్రత కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం..

**- ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి.**

**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 8 (అక్షరంన్యూస్):** మహిళలకు రోజురోజుకు రక్షణ లేకుండా పోతుందని, మహిళలపై రోజు రోజుకూ లైంగిక దాడులు, హత్యలు పెరిగిపోతున్నాయని, దేశంలో మహిళలపై రోజుకు 80 అత్యాచారాలు జరుగుతున్నాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నా వాటిని నివారించి మహిళలకు భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి అన్నారు. శుక్రవారం ఐద్వా వైరా పట్టణ మహాసభ మచ్చా మణి అధ్యక్షతన స్థానిక ఠాగూర్ విద్యాలయం నందు జరిగింది. ఈ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాచర్ల భారతి మాట్లాడుతూ దేశంలో గతంలో ఎన్నడూ చూడని రీతిలో మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని, అయోధ్యలోని రామాలయం ట్రస్ట్ కాంప్లెక్స్ లోనే ఒక యువతిపై సామూహిక లైంగికదాడి జరిగిందనీ, ఒరిస్సాలో ఒక బ్రిగేడియర్ కూతురిపై పోలీసు స్టేషన్ లో పోలీసు అధికారులే దారుణ లైంగిక హింసకు పాల్పడ్డారని, కలకత్తాలో డాక్టర్ ను అత్యాచారం చేసి హత్య చేశారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, రేషన్ షాపుల్లో 14 రకాల నిత్యావసర వస్తువులను ఇవ్వాలని, పింఛన్లు సకాలంలో ఇవ్వాలని, నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు 150 మంది మహిళలతో ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగిన ఈ మహా సభలో 19 సభ్యులతో నూతన పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. వైరా పట్టణ




ఎన్నికయ్యారు. దుద్దుకురి వీరమ్మ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు రమణ, ఐద్వా నాయకులు గుడిమెట్ల రజిత, సీలం పకీరమ్మ, మాజీ ఎంపీపీ బొంతు గుమ్మా సాయిలక్ష్మీ, కంసాని మల్లికా, యాదగిరి కళావతి, ఉప్పెర్ల రాణి, దెవళ్ళ మంగా, తాటి క్రిష్ణకుమారి, చావా కళావతి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609